14.04_Thur-Tharanam 1-8.qxd 4/13/2024 7:07 PM Page 1




www.tharanam.net

# తరణం

THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

**ఆదివారం** ఏప్రిల్ 14 2024

శ్రీ క్రోధి నామ సంవత్సరంఉత్తరాయణం - వసంత ఋతువుచైత్ర మాసం - శుక్ల పక్షంతిథి:షష్ఠి మ3.48 వరకు వారం:ఆదివారం(భానువాసరే) నక్షత్రం:ఆర్ద్ర తె5.19 వరకుయోగం:అతిగండ తె3.13 వరకు కరణం:తైతుల మ3.48 వరకు తదుపరి గరజి తె3.49 వరకువర్జ్యం:మ1.24 - 3.02దుర్ముహూర్తము:ఉ4.32 - 5.21అమృతకాలం:రా7.07 - 8.45రాహుకాలం:సా4.30 - 6.00యమగండ/కేతుకాలం:మ12.00 - 1.30

సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు

వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 191 వైఎస్ఆర్/కడప ఆదివారం 14 ఏప్రిల్ 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 191 YSR/KADAPA Sunday, 14 April 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

## ఉగ్రవాదులకు రూల్స్ ఉండవు.. ప్రతిస్పందన కూడా అలాగే..!

**: జైశంకర్**



పుణె: ఏప్రిల్ 13 (తరణం బ్యూరో)గత పదేళ్లలో దేశ విదేశాంగ విధానంలో గణనీయమైన మార్పు వచ్చిందని కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు ఈ మార్పే సరైన విధానమని తెలిపారు.ముష్కరులకు ఎలాంటి నియమాలు ఉండనప్పుడు.. దాడులకు ప్రతిస్పందన కూడా అలాగే ఉంటుందన్నారు.మహారాష్ట్రలోని పుణెలో జరిగిన ఓ కార్యక్రమంలో జైశంకర్ పాల్గొన్నారు. ఉగ్రవాద ముప్పు, దేశ దౌత్య సంబంధాల వంటి అంశాలపై యువత అడిగిన ప్రశ్నలకు ఆయన బదులిచ్చారు. ఏయే దేశాలతో సంబంధాలు కొనసాగించడం కష్టంగా ఉందని అడగ్గా.. పొరుగున ఉన్న పాకిస్థాన్ అని పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించేది లేదని దాయాదిని ఉద్దేశిస్తూ మరోసారి తేల్చి చెప్పారు.పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని తమ ప్రయోజనాలకు ఉపయోగిస్తోందని మనం మొదట్నుంచీ స్పష్టంగా ఉంటే అప్పుడు భారత విదేశాంగ విధానం భిన్నంగా ఉండేది. అయితే, 2014 నుంచి మన విదేశీ విధానంలో 50 శాతం మార్పు వచ్చింది. అది కూడా ఉగ్రవాదంపై మనం స్పందించే తీరులోనే..! ముంబయి దాడుల తర్వాత ఉగ్రవాదంపై భారత్ స్పందించాలని అందరూ అనుకున్నారు. ఆ సమయంలో పాకిస్థాన్‌పై దాడి చేయడం కంటే.. చేయకపోవడమే వల్లే ఎక్కువ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. ఒకవేళ, 26/11 ముంబయి పేలుళ్ల వంటి ఘటన ఇప్పుడు జరిగితే దానికి మనం ప్రతీకారం తీర్చుకోకపోతే.. తర్వాతి దాడులను మనం ఎలా నిరోధించగలం..?" అని జైశంకర్ అన్నారు."సరిహద్దులకు ఆవల ఉన్నాం కదా.. మనల్ని ఎవరూ టచ్ చేస్తారని ముష్కరులు అనుకుంటున్నారు. అది నిజం కాదని మనం రుజువు చేయాలి. ఉగ్రవాదులు ఎలాంటి రూల్స్ పెట్టుకుని దాడులు చేయరు.. అలాంటప్పుడు వారి చర్యలకు ప్రతిచర్యలు కూడా ఎలాంటి నియమాలకు లోబడి ఉండాల్సిన అవసరం లేదు" అని కేంద్రమంత్రి అభిప్రాయపడ్డారు.

## ఇజ్రాయెల్, ఇరాన్‌లకు వెళ్లొద్దు'.. భారత పౌరులకు విదేశాంగశాఖ అలెర్ట్



ఇంటర్నెట్ డెస్క్: ఏప్రిల్ 13 (తరణం బ్యూరో) పశ్చిమాసియాలో ఉద్రిక్త వాతావరణం నెలకొన్న వేళ భారత ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఇజ్రాయెల్ , ఇరాన్‌లకు ప్రయాణం చేయవద్దని భారత పౌరులకు సూచించింది.తదుపరి ప్రకటన ఇచ్చే వరకూ ఇవి పాటించాలని తెలిపింది. ఇజ్రాయెల్‌పై ఇరాన్ ఏ క్షణమైనా దాడులు చేయొచ్చనే వార్తలు వస్తున్న నేపథ్యంలో విదేశాంగ శాఖ ఈ అడ్వైజరీ జారీ చేసింది.ప్రస్తుతం ఇజ్రాయెల్ లేదా ఇరాన్‌లో ఉంటున్న వారు స్థానిక భారత రాయబార కార్యాలయంతో టచ్‌లో ఉండాలని విదేశాంగ శాఖ సూచించింది. అక్కడ తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపింది. పౌరులు తమ భద్రతపై జాగ్రత్తలు పాటించాలని, బాహ్య కార్యకలాపాలను సాధ్యమైనంత వరకు తగ్గించుకోవాలని పేర్కొంది.ఇదిలా ఉంటే, డమాస్కస్‌లోని తమ రాయబార కార్యాలయంపై దాడి జరిగినప్పటి నుంచి ఇరాన్ తీవ్ర ఆగ్రహంతో ఉంది. ఆ దాడిలో ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ దళానికి చెందిన ఏడుగురు జనరల్స్ మృతి చెందడాన్ని తీవ్రంగా పరిగణిస్తోంది. దీనికి ఇజ్రాయెల్ కారణమని భావిస్తోన్న ఇరాన్.. వారిని శిక్షిస్తామని బహిరంగ ప్రకటనలు చేస్తోంది. అయితే, నేరుగా కాకుండా లెబనాన్ లేదా సిరియా నుంచి తన మద్దతుదారులైన హెజ్‌బొల్లా, ఇతర మిలిటెంట్ సంస్థలతో ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడులు చేయించొచ్చువచ్చనే వార్తలు వినిపిస్తున్నాయి

## సీఎం స్టాలిన్ కోసం రాహుల్ 'స్వీట్' గిఫ్ట్...

**స్వయంగా దుకాణానికి వెళ్లి**



చెన్నై: ఏప్రిల్ 13 (తరణం బ్యూరో)తమిళనాడు పర్యటనలో ఉన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారం నుంచి కాస్త విరామం తీసుకున్నారు.ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ కోసం స్వయంగా దుకాణానికి వెళ్లి.. ఓ 'స్వీట్' గిఫ్ట్ తీసుకున్నారు. ఆ కానుకను అందుకున్న సీఎం.. రాహుల్ అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు.కొయంబత్తూరులో స్టాలిన్‌తో కలిసి రాహుల్ శుక్రవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న విషయం తెలిసిందే. ఈ సభ అనంతరం నిన్న రాత్రి సింగనల్లూరులోని ఓ మిఠాయి దుకాణానికి రాహుల్ వెళ్లారు. ఇందుకు సంబంధించిన వీడియోను కాంగ్రెస్ తమ సోషల్ మీడియా ఖాతాలో పంచుకుంది. అందులో కాంగ్రెస్ నేత రోడ్డు మధ్యలోని డివైడర్‌ను దాటి దుకాణానికి వెళ్లారు.రాహుల్‌ను చూసి షాపు సిబ్బంది ఆశ్చర్యానికి లోనయ్యారు. ఏం కావాలి సర్? అని అడగ్గా.. 'మా బ్రదర్ స్టాలిన్ కోసం మైసూర్ పాక్ కొనాలి' అని చెప్పడం వీడియోలో ఉంది. ఈ సందర్భంగా షాప్‌లోని మిఠాయిలను రాహుల్ రుచిచూశారు. అనంతరం ఆ స్వీట్లను తీసుకుని స్టాలిన్ ఇంటికి వెళ్లి సీఎంకు అందించారు.ఈ వీడియోకు స్టాలిన్ సోషల్ మీడియాలో స్పందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. "నా సోదరుడు రాహుల్ గాంధీ స్వీట్ కానుకతో నా హృదయం నిండిపోయింది. జూన్ 4న (ఎన్నికల ఫలితాలు వెలువడే తేదీ) ఇండియా కూటమి కూడా తప్పకుండా ఇలాంటి తీపి విజయాన్నే అందుకుంటుంది" అని ధీమా వ్యక్తం చేశారు.

## ఏపీలో ట్రిలియన్ డాలర్ల ఎకానమీ సృష్టించడమే లక్ష్యం:

**నారా లోకేశ్**



అమరావతి: ఏప్రిల్ 13 (తరణం బ్యూరో)ఏపీలో ట్రిలియన్ డాలర్ల ఎకానమీ సృష్టించడమే లక్ష్యంగా పని చేస్తామని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలోని సమృద్ధి అపార్టుమెంట్ వాసులతో ఆయన సమావేశమై మాట్లాడారు.ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చాక జిల్లాల వారీగా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. స్థానిక యువతకు

ఉద్యోగాలు కల్పించేందుకు విద్యావిధానంలో సమూల మార్పులు తీసుకొస్తామని తెలిపారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక అమరావతిని సర్వనాశనం చేశారని విమర్శించారు. మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడారన్నారు.ఒక్క విద్యాసంస్థనైనా తీసుకొచ్చారా అని ప్రశ్నించారు. గంజాయికి ఏపీ అడ్డాగా మారిందన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదని ఆరోపించారు. పెరిగిన కరెంటు ఛార్జీలు, ఇంటి, చెత్తపన్ను సామాన్యుడికి భారంగా మారాయని లోకేశ్ అన్నారు

## బాబు బ్యాచ్ ఇళ్ల పట్టాలు ఆపారు.. ఓట్లకు వస్తే నిలదీయండి:

**సీఎం జగన్**



మంగళగిరి: ఏప్రిల్ 13 (తరణం బ్యూరో)ఎన్నికల్లో మన బతుకులు మార్చే నాయకుడిని ఎన్నుకోవాలన్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. ఓటు వేసేటప్పుడు అప్రమత్తంగా లేకుంటే మళ్లీ మోసపోతామని సూచించారు.రంగురంగుల మేనిఫెస్టోతో వస్తున్న చంద్రబాబు విషయం జాగ్రత్తగా ఉండాలన్నారు. సూపర్ సిక్స్, సెవెన్ అంటూ వస్తున్న చంద్రబాబు గతంలో చేసిన అన్యాయాన్ని గుర్తుచేసుకోవాలని సూచించారు.కాగా, సీఎం జగన్ మేమంతా సిద్ధం బస్సుయాత్ర మంగళగిరికి చేరుకుంది. ఈ సందర్భంగా సీఎం జగన్ చేనేత కార్మికులతో ముఖాముఖి అయ్యారు. ఈ క్రమంలో సీఎం జగన్ మాట్లాడుతూ.. గత చంద్రబాబు పాలనను మీరు చూశారు. 58 నెలల కాలంలో మీ బిడ్డ పాలనను చూశారు. ప్రతీ పేదవాడి గుండెల్లో నిలిచేలా మీ బిడ్డ అడుగులు వేశాడు. 58 నెలల పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజల నుంచి వింటున్నాను. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలకు సూచనలు తీసుకుంటున్నాను. చంద్రబాబుకు ఉన్నంత నెగిటివిటీ అనుభవం నాకు లేదు.చేనేత కార్మికులను కూడా చంద్రబాబు మోసం చేశాడు. 2014లో కూటమిగా వచ్చి చంద్రబాబు ఏం చేప్పారో గుర్తు చేసుకోండి. ఓటు వేసేటప్పుడు అప్రమత్తంగా లేకుంటే మళ్లీ మోసపోతాం. గతంలో 98 శాతం హామీలను ఎగ్గొట్టారు. 2 శాతం హామీలను మాత్రమే నెరవేర్చారు. గత పాలనకు, మన పాలనకు తేడాను మీరే గమనించారు. చంద్రబాబు రంగురంగుల మేనిఫెస్టోతో వస్తున్నారు. సూపర్ సిక్స్, సెవెన్ అంటూ వస్తున్నారు. గతంలో కూడా ముగ్గురు కలిసే వచ్చారుఒక్కరికైనా సెంట్ స్థలం ఇచ్చారా?. మనం స్థలం ఇస్తే కోర్టుకు వెళ్లి అడ్డుకున్నారు. ఒక్క ఇల్లైనా ఇచ్చారా?. చేనేత కార్మికులకు ఇల్లు, మగ్గం అని చంద్రబాబు మోసం చేశారు. నేతన్న నేస్తం పథకం కింద రూ.970కోట్లు చేనేత కార్మికులకు అందించాం. మగ్గం ఉన్న ప్రతీ కుటుంబానికి చేయూతనిచ్చిన ప్రభుత్వం మనది. కుల, మత, రాజకీయాలకు అతీతంగా లబ్ధి జరిగింది. గతంలో ఎప్పుడైనా ఇలాంటి పథకం అములు చేసిన సందర్భం ఉందా?. నేతన్నల సంక్షేమం, అభివృద్ధి కోసం రూ.3706 కోట్లు ఖర్చు చేశాం. 1.06లక్షల మందికి లబ్ధి జరిగింది. గతంలో లంచాలు ఇస్తే కూడా సంక్షేమ పథకం అందని పరిస్థితి ఉండేది.దళారులు లేకుండా అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాం. నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లో నగదు జమ చేసిన ప్రభుత్వం మనది. ఎన్నికల్లో మన బతుకులు మార్చే నాయకుడిని ఎన్నుకోవాలి. 2014 ఎన్నికల్లో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను చంద్రబాబు నెరవేర్చలేదు. వాలంటీర్ వ్యవస్థతో అవ్వాతాతలకు పెన్షన్ అందించిన ప్రభుత్వం మనది. పెన్షన్‌ను రూ.3వేలకు పెంచి అందించే అవకాశం నాకు వచ్చింది.50 శాతం వెనుకబడిన వర్గాలకు టికెట్ ఇచ్చిన ఘనత మనదే. దేశ రాజకీయ చరిత్రలోనే ఇది ఒక రికార్డు. బీసీలు ఎక్కువగా ఉన్నా.. చంద్రబాబు బీసీలకు సీటు ఇవ్వలేదు. కుప్పంలో కూడా బీసీలే ఎక్కువ.. అక్కడా బీసీలకు టికెట్ ఇవ్వరు. మనం మాత్రం చేనేత వర్గానికి చెందిన చెల్లెమ్మకు టికెట్ ఇచ్చాము. మంగళగిరిలో లక్షా 20వేల ఇళ్లున్నాయి. లక్షా 8వేల ఇళ్లకు నేరుగా సంక్షేమ పథకాలు అందించాం. 90 శాతం ఇళ్లకు లంచాలకు తావులేకుండా లబ్ధి జరిగింది. నేరుగా వారి ఖాతాల్లోనే నగదు జమ చేసిన ప్రభుత్వం మనదిఅని తెలిపారు.పేదలకు మంచి జరిగితే అడ్డుకునే వాడు రాజకీయ నాయకుడా?. మేనిఫెస్టోలో చెప్పే ప్రతీ హామీని నెరవేర్చిన ప్రభుత్వం మనది. మంగళగిరిలో పేదలకు 54వేల ఇళ్ల స్థలాలు ఇస్తే చంద్రబాబు అడ్డుకున్నాడు. కోర్టులకు వెళ్లి పిటిషన్లు వేసి చంద్రబాబు అడ్డుకున్నాడు. మీ ఇళ్ల పట్టాలు అడ్డుకున్నది చంద్రబాబే. అందుకే ఓటు వేయమని అడిగినప్పుడు చంద్రబాబును నిలదీయండి' అని కోరారు.

## కేజ్రీవాల్ పిటిషన్‌పై ఏప్రిల్ 15న సుప్రీంకోర్టు విచారణ



ఢిల్లీ: ఏప్రిల్ 13 (తరణం బ్యూరో)ఢిల్లీ లిక్కర్ స్కామ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఈడీ తనను అరెస్టు చేయడాన్ని సవాల్ చేస్తూ సీఎం అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ఏప్రిల్ 15న (సోమవారం) విచారించనుంది.సుప్రీంకోర్టు జస్టిస్‌లు సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం ఉదయం 10:30 గంటలకు దీనిపై విచారణ జరపనుంది. కాగా తనను ఈడీ అరెస్టు చేసి.. రిమాండ్‌కు తరలించడంపై గతంలో కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే సీఎం అరెస్టును సమర్థించేందుకు ఈడీ వద్ద తగినన్ని ఆధారాలు ఉన్నాయని హైకోర్టు తెలిపింది. అరెస్టు విషయంలో దర్యాప్తు సంస్థను నిందించలేమని పేర్కొంది. ఈ మేరకు కేజ్రీవాల్ పిటిషన్‌ను ఏప్రిల్ 9న కొట్టివేసింది. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ మరుసటి రోజే కేజ్రీవాల్ సుప్రీంను ఆశ్రయించారులిక్కర్ స్కాం కేసులో మనీలాండరింగ్ అభియోగాలపై మార్చి 21వ తేదీన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసింది. తర్వాత కొన్ని రోజుల పాటు తమ కస్టడీకి తీసుకొని విచారించింది. అనంతరం కేజ్రీవాల్‌కు ఏప్రిల్ 15 వరకు జ్యుడీషియల్ రిడ్‌లో విధించడంతో ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్నారు.

14.04_Thur-Tharanam 1-8.qxd 4/13/2024 7:07 PM Page 3



# ఇంటర్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు.

## ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణ మూర్తి.

మదనపల్లి ఏప్రిల్ 13, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) మదనపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో 2023 - 24 విద్యా సంవత్సరంలో కళాశాలకు చెందిన విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి ప్రదమ స్థానములో నిలచారని ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణ మూర్తి వెల్లడించారు. ఈ సందర్భంగా శనివారం అయన మాట్లాడుతూ రెండవ సంవత్సరం లో షేక్ తహీరాసమర్ 1000 కి 979 మార్కులు యంపిసి లో సాదించి టాపర్ గాను, బైపిసి లో గీత మాధురి 1000 కి 964 మార్కులు, సమీరా కౌసర్ సిఈసి లో 1000 కి 951మార్కులు సాధించిందన్నారు. మొదటి సంవత్సరం బైపిసి లో సభహుల్ పిరాడౌస్ 440 కి 431 మార్కులు, ఎంపీసీ లో లక్ష్మి భవాని 470 కి 423 మార్కులతో 90 శాతం, హెచ్ఈసి 500 కి 471 ఏ.బి ఇక్రా మార్కులు తో కళాశాలలో 82 శాతం ఫలితాలు సాదించచారని కళాశాల ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్ తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపిసి లో 1000 కి 979 ఎస్.తహీరా సమర్ మార్కులు తో టాపర్ గా నిలిచింది. బైపిసి లో 1000 కి గాను 964 మార్కులతో గీత మాధురి, సిఈసి లో 1000 కి 951 మార్కులు తో ఎస్.సమీరా కౌన్సర్, హెచ్ఈసి లో 1000 కి 818 మార్కులు తో తో ఎస్. మహిహా, హెచ్ఈసి ఉర్దూ మీడియం లో 1000 కి 809 సబ్రిన్ సాధించారని ప్రిన్సిపాల్ తెలిపారు. అలాగే ఎంపీసి లో జె . లక్ష్మి భవాని 470 కి 423 మార్కులతో ఉత్తీర్ణత, బైపిసి లో ఎస్ .సబహుల్ ఫిరదోస్ 98 శాతం తో 440 కి 431 మార్కులు,సిఈసి లో ఎస్ సమీరా 500 కి 467 మార్కులతో , హెచ్ఈసి లో ఏబి. ఇక్రా 500 కి 471 మార్కుల తో మార్కులు సాదించారు. ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ కోర్సెస్ లో ఎంపిహెచ్డబ్ల్యు నర్సింగ్ లో సబియా సుల్తానా 1000 కి గాను 977 మార్కులు, సిరికల్చర్ లో మల్లేశ్వరి 1000 కి 924 మార్కులు, ఏ అండ్ హెచ్ లో గరిష్మా 1000 కి 918 మార్కులు సాధించినట్లు చెప్పారు. మొదటి ఏడాది లో సిరికల్చర్ లో రుచిత 500 కి 466 మార్కులు, ఏ అండ్ టి లో అర్చన 500 కి 461, ఎంపీహెచ్డబ్ల్యు లో అఖిల 500 కి 458 మార్కులు సాదించారని గోపతి బాలకృష్ణ మూర్తి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థినుల తల్లి తండ్రులకు, అద్యాపకులు, కష్టించి ఉత్తమ ఫలితాలు సాదించిన విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఫెయిల్ విద్యార్థినులు, పేరంట్స్ బాదపడకుండా సప్లిమెంటరీ పరీక్షలకు కళాశాలలో ప్రత్యేక శిక్షణ ఇస్తామని తెలిపారు.కార్పోరేట్ ఫలితాలను ప్రభుత్వ బాలకల కళాశాల విద్యార్థినులు పలితాలు సాదించడం గర్వం గా ఉందన్నారు.



# ప్రతిపక్ష పార్టీ నాయకులు నాన్ లోకల్ అంటూ ప్రచారాలు

## అభ్యర్థి తనయుడు రేవంత్ చక్రవర్తి



నెల్లూరు ఏప్రిల్ 13(తరణం బ్యూరో )మేరిగ మురళీని నాన్ లోకల్ అంటూ ప్రతిపక్ష పార్టీ నాయకులు ప్రచారం చేస్తున్నారని,అయితే మురళి మా ఇంటి మనిషి అని ప్రజలు చెబుతున్నారని వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి కుమారుడు మేరిగ రేవంత్ చక్రవర్తి పేర్కొన్నారు.గూడూరు పట్టణంలోని 12వ వార్డులో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని ఇంటింటికి వెళ్ళి ప్రజలతో మాట్లాడారు.గూడూరు పట్టణంలోని 12వ వార్డులో వైకాపా ఎమ్మెల్యే మేరిగ మురళీధర్ తరపున ఆయన కుమారుడు రేవంత్ చక్రవర్తి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి ఆయన ఇంటింటికి వెళ్ళి ప్రజలతో మాట్లాడారు.వైకాపా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు వివరిస్తూ ముందుకు సాగారు.కరపత్రాలు అందజేశారు.ముందుగా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా రేవంత్ చక్రవర్తి మాట్లాడుతూ...ప్రతిపక్ష పార్టీ నాయకులు నాన్ లోకల్ అంటూ ప్రచారం చేస్తున్నారని,అయితే మురళీధర్ ను ప్రజలు మా ఇంటి మనిషి అని అంటున్నారన్నారు.నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి ని కోరుకునే తన తండ్రిని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.ఇంకా మరికొందరు నాయకులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అద్యక్షుడు బోమిడి శ్రీనివాసులు,నాయకులు జమళ్ళ వాసు,సుకన్య,కోదండ రామయ్య,సాయి,పూర్ణ,చింతంరెడ్డి క్రిష్ణ ప్రసాద్ రెడ్డి,తాళ్ళూరు శ్రీనివాసులు, సురేష్,అల్తాఫ్,షబ్బీర్,జయరామయ్య,సతీష్ రెడ్డి,గోపీ యాదవ్,వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణం క్లీన్ స్వీప్ చేస్తాం....!

## జోరుగా హుషారుగా..."వాసుపల్లి" వైసిపి ప్రచారం

## 31 వ వార్డులో వెల్లువెత్తిన ప్రజాభిమానం

(విశాఖపట్నం.ఏప్రియల్13, తరణం ప్రతినిధి)దక్షిణ నియోజకవర్గం అన్ని వర్గాల ప్రజలు వైసిపితో ఉన్నారనడానికి ప్రచారంలో పెద్ద ఎత్తున చూపిస్తున్న అభిమానమే నిదర్శనమని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు.31,వ వార్డు వైసిపి అధ్యక్షుడు బాపు ఆనంద్ ఆధ్వర్యంలో రెండవ రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా కనకల వీధి,బొడ్డు నాయుడు తోట,చాకలిపేట,విశ్వనాథ్ రోడ్డు,శివాలయం రోడ్డు,సింగ్ హొటల్ డౌన్ రోడ్డు తదితర ప్రాంతాల్లో గడపగడపకు వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. పెద్ద ఎత్తున ప్రజాభిమానం చూపిస్తూ హారతిలిస్తూ మహిళలు బ్రహ్మరథం పట్టారు. వాసుపల్లి గణేష్ కుమార్ చేసిన సేవలకు తాము ఓటు ద్వారా రుణం తీర్చుకుంటామని 31వ వార్డు ప్రజలు భరోసా కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్కుమార్ మాట్లాడుతూ వార్ వన్ సైడ్ మాత్రమేనని, ప్రచారంలో కూడా ప్రజల కష్టాలు బాధ్యతగా తెలుసుకుంటున్నామన్నారు. కనకల వీధిలో 220 గడపలు కలిగిన స్కీములు ఇళ్ల లకు ఆధునికరణకు జీవీఎంసి తో పోరాడి రెండు కోట్ల రూపాయలు నిధులు విడుదల చేయించిన ఘనత ఈ వాసుపల్లిదే అన్నారు.తెగింపు ధైర్యం కలిగిన జననేత జగనన్నను ఆదర్శంగా తీసుకొని ప్రజలకు పథకాలు అందించడమే కాకుండా, సొంత నిధులతో ఆర్థిక సహాయాలు అందించామన్నారు.ప్రజా దర్బార్ల ద్వారా ఐదు ప్రాంతాలలో ఐదేళ్లు పూర్తిగా ప్రజల వద్దకే పాలనందించామని తెలిపారు. ఆ అభిమానమే నేడు పెద్ద ఎత్తున ప్రజల ఆదరిస్తున్నారని అన్నారు. ఎక్కడికి వెళ్లినా వైసీపీకి మాత్రమే ఓటు వేస్తామని చెప్పడం సంతోషంగా

ఉన్నారు.రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మన్ జాన్ వెస్లీ మాట్లాడుతూ దక్షిణంలో వాసుపల్లి ప్రచారం చూస్తుంటే గెలుపు కోసం కాదు విజయోత్సవ సభల సాగుతుందని అన్నారు. వారి అభిమానం మంత్రిని చేసే వరకు వదిలేలా లేరని ఆనందం వ్యక్తం చేశారు.దక్షిణ పరిశీలకులు ద్రోణం రాజు శ్రీ వాత్సవ్ మాట్లాడుతూ 31 వ వార్డులోనే కాదు దక్షిణలో ఇప్పటివరకు జరిగిన ప్రచారాలు అంబరాన్ని అంటాయన్నారు.వాసుపల్లి చేసిన సేవలు పట్ల ప్రజలు ఎంతో విశ్వాసంగా ఉన్నారన్నారు.స్థానికంగా వాసుపల్లి గణేష్కుమార్ నీ విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీని అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామని ప్రజలు కంకణం కట్టుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో 31 వ వార్డు వైసిపి సీనియర్ నాయకులు

బాబురావు,పి రాజు,గంటా, ధనలక్ష్మి,మహేష్,సుందర్ కార్యకర్తలు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మాచుపల్లె లో వైసీపీ ఇంటింటి ప్రచారం



సిద్దవటం ఏఫ్రిల్ 13(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) మాచుపల్లె లో వైసీపీ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాజంపేట వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్నాథరెడ్డి కి మద్దతుగా ఆయన తనయుడు అకేపాటి భరత్ రెడ్డి, వైసీపీ మండల ఇంచార్జ్ మేడా మధుసూదన్ రెడ్డి,వైసిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి లు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు మాచుపల్లి, సంటిగారిపల్లి, మూలపల్లి గ్రామాల్లో పర్యటించి వైసీపీ కి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతోందని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించడం జరిగిందన్నారు. అభివృద్ధి జరగాలన్నా, సంక్షేమ పథకాలు అందాలంటే వైసీపీ కి ఓటు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి, ఉప మండలాధ్యక్షులు నారపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ నీలకంఠా రెడ్డి, నిమ్మకాయల ప్రసాద్ రెడ్డి, వావిళ్ల శ్రీనివాసులు రెడ్డి, లీగల్ సెల్ కార్యదర్శి నాయబ్ రసూల్, జిల్లా మైనారిటీ సెల్ కార్యదర్శి వలిచాన్, రైతు విభాగం జిల్లా కార్యదర్శి పల్లె సుబ్బారామిరెడ్డి, బీసీ విభాగం జిల్లా కార్యదర్శి కేవి సుబ్బయ్య, కుప్పం సుబ్బారెడ్డి, మాచనూరు సుబ్బారెడ్డి, సయ్యద్ హిదాయతుల్లా, ఆలం గోపాలస్వామి, ఆలం చైతన్య, రావుల సుబ్బారెడ్డి, మేకల క్రిష్ణారెడ్డి, సయ్యద్ గౌస్ మొహిద్దీన్, చంద్ర ఓబుల్ రెడ్డి, జ్యోతి లక్ష్మిరెడ్డి, జ్యోతి శివకుమార్ రెడ్డి, శోభన్ రెడ్డి, సిద్దవటం మండల వైసీపీ నాయకులు పాల్గొన్నారు

# సిద్ధవటం లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం సుడిగాలి పర్యటన

సిద్ధవటం ఏప్రిల్ 13(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) రాజంపేట టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం శనివారం సిద్ధవటం మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలను కలిసి ఎన్డిఏ కూటమి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కోరారు అనంతరం టక్కోలి ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారాముల ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు గ్రామస్తులు ఆయనకు పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు అనంతరం ఆయన సీతారామలక్ష్మణలను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.టక్కోలు ఎస్సీ కాలనీలోని మహిళలు మంచినీళ్లు సరిగా రావడం లేదని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఆయన మాట్లాడుతూ ఎస్సీ కాలనీకి కూత వేటు దూరంలో పెన్నా నది ఉండగా కాలనీ వాసులకు త్రాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు ఎలక్షన్ కోడ్ అమల్లో ఉండగా కొన్ని వాగ్దానాలు ఇవ్వలేమని ప్రతి ఒక్కరూ ఎన్ డి ఏ ప్రభుత్వానికి మద్దతు తెలపాలని సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ మండల ప్రెసిడెంట్ నరసింహారెడ్డి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు మోహన్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి నాగ ముని రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు, సింగల్ విండో మాజీ డైరెక్టర్ బాలిరెడ్డి, రాజంపేట తెలుగుదేశం పార్టీ యువ నాయకులు రాజా నాయుడు, మాచుపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు పిచ్చిరెడ్డి, దేగల వారి పల్లి తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత శంకర్ రెడ్డి, అసెంబ్లీ బీసీ సెల్ కార్యదర్శి రాజశేఖర్ పెద్దపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు, పార్ల శ్రీనివాసులు జ్యోతి సుబ్బారెడ్డి అయ్యప్ప నాయుడు,నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# ఇంటర్ పరీక్ష ఫలితాలలో వైయస్సార్ జిల్లా చివరి స్థానం నుంచి ఐదవ స్థానం

## జిల్లాసెక్రెటరీ చెప్పలి రాజారావు



కడప ఏప్రిల్ 13 (తరణం విలేకరి) వైయస్సార్ జిల్లాలో ఇంటర్మీడియట్ 2024 పరీక్ష ఫలితాలలో జిల్లా రాష్ట్రంలోని ఐదవ స్థానంలో నిలబడింది ఇదివరలో చూస్తే వైఎస్ఆర్ జిల్లా ఎప్పుడు చివరి స్థానంలో ఉండేది కానీ అటువంటి దాన్ని ఐదవ స్థానం వరకు ఉత్తీర్ణత శాతాన్ని సాధించడానికి కృషిచేసిన వైఎస్ఆర్ జిల్లా ఆర్ఐఓ బండి వెంకటసుబ్బయ్య కు కడప ప్రభుత్వ జూనియర్ అధ్యాపకుల సంఘం శుభాకాంక్షలు తెలియజేసినది మరియు డి ఈ సి మెంబర్స్ నిర్వహణ సిబ్బంది, చీఫ్ సూపర్నెంట్లు మరియు డిపార్ట్మెంట్ ఆఫీసర్స్, కస్టోడియన్స్ అందరికీ జిల్లా ప్రభుత్వ అధ్యాపకుల సంఘం తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ కడప జిల్లాలో భవిష్యత్తులో ప్రథమ స్థానంలో నిలపలా అని, కడప జిల్లా కి ఒక నూతన శకం మొదలైంది ఇదే ప్రగతి ఒరవడి చివరి వరకు చ్ ముందుకు తీసుకెళ్లాలని మనస్ఫూర్తిగా తెలియజేస్తూ ప్రభుత్వ జూనియర్ అధ్యాపకుల సంఘం (జి. జె .ఎల్. ఏ )సెక్రటరీ చెప్పలి రాజారావు ఒక ప్రకటనలో తెలియజేశారు

# ఒంటిమిట్ట లో బిజెపి ప్రచారం

ఒంటిమిట్ట ఏప్రిల్ 13 తరణం విలేఖరికడప జిల్లా మండల కేంద్రమైన ఒంటిమిట్టలో బిజెపి మండల అధ్యక్షుడు బాలరాజు శివరాజు, పార్లమెంట్ లీడర్ తోట నాగేష్ ఆధ్వర్యంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి అభ్యర్థులు ఎంపి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి, సుగవాసి సుబ్రమణ్యం ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమం లో మోదుగుల నరిసింహులు పార్లమెంట్ కార్యదర్శి రాజంపేట తెలుగుదేశం పార్టీ గురాజీ వర్మ దేరింగ్ల రామయ్య గోశాల నరసింహస్వామి ప్రతాపరెడ్డ పాల్గొన్నారు.



# రాష్ట్రం నుంచి వైసీపీ పార్టీ ని తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధం..

## ప్రభుత్వం మారినా...ప్రజలు ఇబ్బంది పడకూడదు..

## నెల్లూరు సిటీ అభ్యర్థి,మాజీ మంత్రి నారాయణ



నెల్లూరు ఏప్రిల్ 13(తరణం బ్యూరో )మే 13వతేదే...వైసీపీకి చివరి డేట్ అని...రాష్ట్రం నుంచి ఈ ప్రభుత్వానికి తరిమికొట్టేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని...మాజీ మంత్రి, నెల్లూరుసిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ ఎద్దేవా చేశారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా... ఆయన నెల్లూరు నగరం 4వ డివిజన్ మైపాడు గేట్ సెంటర్, ఆంజనేయస్వామి గుడి తదితర ప్రాంతాల్లో నగర అధ్యక్షుడు మామిడాల మధుతో కలిసి పర్యటించారు. ముందుగా నారాయణకి... స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఆయనపై అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ... మహిళలు హారతలు పట్టి స్వాగతించారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని ఇంటింటికెళ్లి...టీడీపీ సూపర్ సిక్స్ కరపత్రాలు పంపిణీ చేస్తూ...తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన అభివృద్దిని వివరించారు. ప్రజలందరూ ఆలోచించి...మే 13న జరిగే ఎన్నికల్లో... సైకిల్ గుర్తుపై రెండు ఓట్లేసి...ఎమ్మెల్యేగా నన్ను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలన అఖండ మెజారిటీతో గెలిపించాలని నారాయణ ప్రజలకి విజ్ఞప్తి చేశారు. మాజీ మంత్రి పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ.. ఏ ప్రాంతానికి వెళ్లినా ప్రజల స్పందన అనూహ్యంగా ఉందని...దానికి కారణం...2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వంలో జరిగిన డెవలప్ మెంటేనని తెలిపారు. ఈ డివిజన్‌లో అధిక శాతం నిరుపేదలు జీవిస్తున్నారన్నారు. ప్రచారంలో పలువురు సార్...మేము అప్పుడు డబ్బులు కట్టాము...మాకు ఇప్పటి వరకు ఇల్లు రాలేదని నా దృష్టికి తీసుకువచ్చారు. గత ఐదేళ్లుగా నిరుపేదలకు ఇల్లు ఇవ్వకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వాలు మారినా...ప్రజలు మాత్రం ఇబ్బంది పడకూడదని చెప్పారు. ఎప్పుడైతే ప్రజలు ఇబ్బంది లేకుండా చేస్తారో...దానినే ప్రజాపరిపాలన అంటారని తెలియజేశారు. నాయకుడు అనే వాడు ప్రజల్ని పార్టీ పరంగా చూడకూడదన్నారు. నేను మంత్రిగా ఉన్న సమయంలో ఏ వార్డ్ కి వీధి కావాలో ఆ వీధికి వేశానని...నేను అప్పుడు మా కార్యకర్త...మీ కార్యకర్త అన్న వ్యత్యాసాలు చూడలేదన్నారు. ప్రజా సమస్యలు తీర్చడమే నాయకుడి లక్షణమని వైసీపీ నాయకులకు ఆయన చురకలంటించారు. ప్రజలందరూ మీ అమూల్యమైన ఓటుని సైకిల్ గుర్తుపై వేసి...నన్ను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపించాలని నారాయణ ప్రజల్ని కోరారు. మేమిద్దరం అధికారంలో ఉంటే... భారతదేశంలోనే నెల్లూరుని నెం. 1 మోడల్ సిటీగా చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఓటర్ సెల్ఫీ బూత్ ప్రారంభం..

## కలెక్టర్ హరి నారాయణన్






నెల్లూరు ఏప్రిల్ 13(తరణం బ్యూరో )సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మే 13వ తేదీన జిల్లాలో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం కందుకూరులోని టీ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటర్ సెల్ఫీ బూత్ ను కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ఎన్నికల శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో ఈనెల18వ తేదీన ఎన్నికలకు గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈనెల18వ తేదీ నుండి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈనెల 29వ తేదీ నాటికి ఎన్నికల్లో నిలిచే అభ్యర్థుల జాబితాలు ప్రకటించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు అవసరమైన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లను ర్యాండమైజేషన్ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేయడం జరిగిందన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల ర్యాండమైజేషన్ చేసిన విధంగా ఇ.వి.ఎం.లను ఈరోజు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు అప్పగించడం జరుగుతుందన్నారు. కందుకూరు, కావలి నియోజకవర్గాలకు సంబంధించిన .పీ.ఓలు మరియుఏ.పి. ఓలకు ఎన్నికలపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. మరో విడత ఈనెల 15వ తేదీన పి.ఓలకు మరియు ఎ.పీ.ఓలకు ఎన్నికలపై శిక్షణా తరగతులు నిర్వహిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ కందుకూరు నియోజకవర్గ పరిధిలోని జాతీయ రహదారి తెట్టు వద్ద స్టాటికల్ సర్వేలెన్స్ టీమ్ చెక్ పోస్ట్ ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ మహానగరంలో మళ్లీ హత్య

## ఆరిలోవలో యువకుడ్ని హతమార్చిన దుండగులు



(విశాఖపట్నం.ఏప్రియల్13, తరణం ప్రతినిధి)మహా విశాఖ నగరంలో మరో హత్య సంఘటన కలకలం రేపింది. ఇటీవల కాలంలో విశాఖలో వరుసగా హత్యలు జరుగుతున్నాయి.వారానికి కనీసం రెండు లేక మూడు హత్య సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. అందులో కొన్ని రౌడీ షీటర్ల మధ్య వివాదాల కారణంగా జరిగితే,మరికొన్ని మద్యం మత్తులో తిట్టిన వివాదాల నేపథ్యంలో జరుగుతున్నాయి. తాజాగా అరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలోని కృష్ణాపురంలో ఓ యువకుడ్ని దారుణంగా రాళ్లతో కొట్టి చంపిన సంఘటన సంచలనం రేకెత్తించింది.శుక్రవారం అర్ధరాత్రి దాటాక చోటు చేసుకున్నట్లుగా భావిస్తున్న ఈ సంఘటనలో ఓ వ్యక్తిని నిర్మానుష్య ప్రదేశంలో రాళ్లతో కొట్టి చంపారు.దీనికి సంబంధించి పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి.ఆరిలోవ 13,వ వార్డు ఎర్ర్రి దుర్గానగర్‌కు చెందిన అమర్ (35)భార్య పిల్లలతో ఉంటున్నాడు. శుక్రవారం రాత్రి 8గంటలు దాటిన తర్వాత బయటకు వెళ్లిన అమర్ ఫోన్ స్విచ్ఛాఫ్ రావడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు.ఈ క్రమంలో శనివారం తెల్లారేసరికి కృష్ణాపురంలోని రాళ్ల మధ్య అతని శవం కనిపించడంతో బెంబేలెత్తిపోయిన స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు.అమర్‌పై గతంలో ఎలాంటి కేసులూ నమోదు కాలేదని,అయితే ఆయన చిన్నచిన్న సెటిల్మెంట్లు మాత్రం చేసేవాడని పోలీసులు ప్రాథమికంగా చెబుతున్నారు. మృతుడు ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన కంచర్ల అచ్యుతరావు అనే నాయకుడికి అనుచరుడుగా గా గుర్తించబడ్డాడు.విశాఖ తీర్పు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎంవివి సత్యనారాయణ తరపున ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నట్లుగా సమాచారం. ఇద్దరు భార్యలు ఉన్నారని సమాచారం.స్థానిక యువకులతో మాత్రం అప్పుడప్పుడు అల్లరి చిల్లరగా తిరిగేవాడని ఆ ప్రాంత వాసుల ద్వారా పోలీసులు తెలుసుకున్నారు.నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ రవిశంకర్ అయ్యర్ సహా పోలీస్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని మరిన్ని వివరాలు తెలుసుకున్నారు. క్లూస్ టీం ఆరా తీసింది.పోలీస్ జాగిలాన్ని తెప్పించగా సమీపం వరకు వెళ్లి ఆగింది.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు కేజీహెచ్‌కు తరలించారు.కేసు నమోదు చేసి ఆరిలోవ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

# బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు.



మదనపల్లి ఏప్రిల్ 13, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :నేడే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చౌడేపల్లి లో గల ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ ఎస్సీ బాల బాలికల హాస్టల్స్ విద్యార్థి ని విద్యార్థులకు మరియు బీసీ బాలికల హాస్టల్ విద్యార్థినులకు ఆటలు పోటీలు నిర్వహించారు.శనివారం వార్డెన్స్ సురేష్ బాబు, దీపారాణి ఆధ్వర్యంలో జరిగిన ఆటల పోటీలకు చౌడేపల్లి అంబేద్కర్ భవన్ అధ్యక్షులు విశ్రాంత బ్యాంకు మేనేజర్ రెడ్డెప్ప, కూరపర్తి శ్రీనివాసులు, కెవిఎస్ మండల అధ్యక్షులు వాసు, శేఖర్ బాబు, సిద్దిపేట శంకర్, పొదలపల్లి రమణ, హరి, గోవిందు తదితరులు హాజరు కావడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు కబ్బడి, కోకొ, పరుగు పందెం, వ్యాసరచన వకృత్వపు పోటీలు, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం రాజ్యాంగ నిర్మాత జయంతి రోజున విద్యార్థుల్లో అంబేద్కర్ భావజాల స్పూర్తిని నింపటం కోసం మరియు ఆయన అడుగుజాడల్లో అభివృద్ధి సాధించే విధంగా ప్రేరణ కలిగించడానికి ఆటల పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించి అందులో విజేతలకు బహుమతులు అందజేస్తూ భవిష్యత్తులో వారు ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా స్ఫూర్తి ని రగిలిస్తున్నామని విశ్రాంత బ్యాంకు మేనేజర్ రెడ్డెప్ప చెప్పారు. పోటీలలో గెలిచిన వారికి నేడు విద్యా సంవత్సరానికి అవసరమైన విద్యా సామాగ్రిని వారికి బహుమతి గా అంద జేయడం జరుగు తుందన్నారు. హాస్టల్ వార్డెన్లు సురేష్ బాబు, దీపారాణి లు మాట్లాడుతూ విద్యార్థుల ను పుస్తకాలకే పరిమితం చేయకుండా క్రీడా స్ఫూర్తిని నింపటం కోసం పోటీలు నిర్వహించి బహుమతులు అందిస్తున్నట్లు చెప్పారు.

# మదనపల్లి మండలంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థికి బ్రహ్మారథం పట్టిన ప్రజలు.

## అభిమాన నాయకులపై పూల వర్షం కురిపిస్తూ మంగళహారలతో స్వాగతం.

## వైయస్సార్సీపీ తోనే గ్రామాల సుస్థిర అభివృద్ధి సాధ్యం.

## సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి భరోసా కల్పిస్తామన్న నేతలు.



మదనపల్లి ఏప్రిల్ 13, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి మండలం బొమ్మన చెరువు, కోటావారి పల్లి, మాలేపాడు, పెంచు పాడు గ్రామాల్లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అలాగే తమ అభిమాన నాయకులపై అడుగడుగున పూల వర్షం కురిపిస్తూ మంగళహారలతో ఘన స్వాగతం పలికారు. ఇందులో భాగంగా మదనపల్లి వైఎస్ఆర్సీపీ ఎంఎల్ఏ అభ్యర్థి నిస్సార్ అహమ్మద్, మాజీ శాసన మండలి సభ్యులు బి. నరేష్ కుమార్ రెడ్డి లు నిర్వహించిన ఇంటింటా ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక ప్రజలు కోలాటం, మంగళ హారతుల తో పూల వర్షం కురిపించి తమ అభిమానాన్ని చాటు కొన్నారు. వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు లతో కలిసి విస్తృతంగా పర్యటించి ఓటర్లను కలుసుకొని జగనన్న ప్రభుత్వం ద్వారా ప్రజలకు జరిగిన మేలును వివరిస్తూ కరపత్రాలు పంచి పెడుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా నరేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాలకు భిన్నంగా జగన్మోహన్ రెడ్డి పరి పాలనను ప్రజల వద్దకే తీసుకు వచ్చి సచివాలయ వ్యవస్థ ను ఏర్పాటు చేసి వాలంటీర్ల ద్వారా ప్రతి ఇంటికి నేరుగా ప్రయోజనాలు అందించిన ఏకైక ప్రభుత్వం వైఎస్ఆర్సిపి దే అన్నారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు మండల కేంద్రాలకు తిరిగే అవసరం లేకుండా స్థానికంగా ఏర్పాటు చేసిన సచివాలయం లోనే అన్ని పరిష్కారం చేసుకునే వీలు కల్పించిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని గుర్తు చేశారు. ఈ విషయాలను ప్రజలు గుర్తించి వచ్చే నెలలో జరిగే సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థిగా నిస్సార్ అహమ్మద్, ఎంపీ అభ్యర్థి గా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిలకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ ప్రజలు తన విజయానికి అండగా నిలిస్తే వారికి రుణపడి నిస్వార్థంగా సేవలు అందిస్తానని ప్రకటించారు. మాజీ ప్రభుత్వ ఉద్యోగిగా సమస్యలపై సంపూర్ణ అవగాహనతో అర్హులైన ప్రతి ఒక్కరికి మంచి జరిగే విధంగా పూర్తి సమయం వెచ్చిస్తానని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల సర్వతో ముఖాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలతో పనులు చేస్తామన్నారు. కుల మత రాజకీయాలకు అతీతంగా జగనన్న అందిస్తున్న అన్ని పథకాలు అర్హులందరికీ అందే విధంగా చేయడమే తమ అంతిమ లక్ష్యమన్నారు. కావున ప్రజలంతా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి గా తనకు, ఎంపీ అభ్యర్థి గా మిథున్ రెడ్డి కి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలవాలంటే అభివృద్ధిలో అగ్రభాగాన ఉండాలన్న జగనన్న ప్రభుత్వాన్నే తిరిగి గెలిపించుకోవాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు దండు కరుణాకర్ రెడ్డి, సర్పంచులు ఆనంద పార్థసారథి, గణేష్, సాలమ్మ, నారాయణస్వామి, వెలుగు చంద్ర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేణుగోపాలస్వామి ఆలయాన్ని సందర్శించిన బేరి రామచందర్ యాదవ్

పఠాన్ చేరు, ఏప్రిల్ 13 ,(తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని బీరంగూడ రాఘవేంద్ర కాలనీలో యాదవ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో పాండురంగారావు యాదవ్ విద్యావంతుల వేదిక అధ్యక్షులు సంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 10, 2024 నుండీ ఏప్రిల్ 12, 2024 వరకు నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయం ప్రక్కన వేణుగోపాల స్వామి విగ్రహ ప్రతిష్ఠ జరిగింది. సంగారెడ్డి యాదవ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఆలయాన్ని బేరి రామచంద్ర యాదవ్, కుమార్ యాదవ్ లు సందర్శించి టెంపుల్ కమిటీ వారిని అభినందించారు. దేవాలయాన్ని పూర్తి స్థాయిలో నిర్మించమని కోరారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ.. యావత్ ప్రపంచానికి భగవద్గీతను అందించి, జీవిత సారాన్ని నేర్పిన గొప్ప భగవానుడు మన శ్రీకృష్ణుడు. ఆ భగవానునికి ఆలయ నిర్మాణం చేయడం మన పూర్వజన్మ సుకృతం అని అన్నారు. శ్రీకృష్ణ భగవానుడు సకల జనులకు ఒక గొప్ప గురువు, వైద్యుడు, సంగీత విద్వాంసుడు, ధర్మ పరిరక్షకుడు, న్యాయపక్షపాతి కువలయ రాజు అని అన్నారు. అలాంటి ఆదర్శ భగవానునికి ఆలయం నిర్మిస్తున్న ఆలయ కమిటీ సభ్యులకు అధ్యక్షునికి అభినందనలు తెలియజేశారు. యాదవులంతా ఐక్యమత్యంగా కలిసిమెలిసి ఈ నిర్మాణ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని తద్వారా శ్రీకృష్ణ భగవానుని కరుణ కృపాకటాక్షాలు అందరి మీద ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బందరు పాండురంగారావు యాదవ్, శివకుమార్ యాదవ్, బీసీ సంఘం ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు అందెల కుమార్ యాదవ్, గోపి యాదవ్, నాగరాజు యాదవ్, వెంకటేష్



యాదవ్, చంద్రశేఖరరెడ్డి, ఓబులరెడ్డి, వెంకటేష్ కాపు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పాండురంగారావు యాదవ్ విద్యావంతుల వేదిక అధ్యక్షులు, సంగారెడ్డి జిల్లా ఆలయ నిర్మాణానికి విరాళాలు ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి తమ వంతు విరాళాలు అందించి ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. 9989706548 ఈ నంబర్ కి ఫోన్ పే గూగుల్ పే ద్వారా విరాళాలు అందించొచ్చు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కూడా సందర్శించి డాక్టర్ మనీష్ యాదవ్, చేస్తున్న సామాజిక సేవను భేరి రామచంద్ర యాదవ్ అబినందించారు.

# ఉపాధి హామీ కులి 4వందలు చేస్తాం ఎమ్మెల్యే భోజ్జు పటేల్



ఖానాపూర్ (కడం) ఎప్రిల్ 13 (తరణం బ్యూరో)రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని ఉపాధి హామీ కూలీలకు 4వందలు పెంచుతామని ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం కడెం మండలంలోని పాండ్వాపూర్ గ్రామం వద్ద ఉపాధి హామీ పనులు చేస్తున్న వారినీ ఎంపీ అభ్యర్థి సుగుణతో కలసి కూలీల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీయేనని పేర్కొన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బారి మెజార్టీ తోగెలిపించలని అన్నారు రాహుల్ గాందీని ప్రధానిని చేస్తేనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు తదితరులు ఉన్నారు.

# నల్లగండ్ల హుడాలో మౌలిక వసతులు అభివృద్ధికి కృషి చేయాలని కోరిన..కాలనీ వాసులు

## శాశ్వత పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటాం..కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 13 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల నల్లగండ్ల హుడా కాలనీ వాసులు ఏర్పాటు చేసిన సమావేశానికి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్లగండ్ల హుడా కాలనీ లో భూగర్భడ్రైనేజీ, సీసీ రోడ్డు, ఇంటర్నల్ కనెక్టింగ్ రోడ్లు, మంచి నీళ్లు, విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అనంతరం తమ కాలనీలో ఉన్న పార్క్ స్థలంలో ఓపెన్ జిమ్, చిల్డ్రెన్స్ పార్క్, క్రీడా ప్రాంగణం, మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్, ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. ఈ మేరకు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి స్పందించి వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. నల్లగండ్ల హుడా కాలనీ వాసులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా భూగర్భడ్రైనేజీ సీసీ రోడ్డు, మంచి నీళ్లు, ఓపెన్ జిమ్, చిల్డ్రెన్స్ పార్క్, క్రీడా ప్రాంగణం వ్యవస్థ అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు వేగంగా చేపట్టి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల శుభకార్యాలకు తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉండే విధంగా హైటెక్ కన్వెన్షన్ లకు ధీటుగా మల్టీ పర్పస్ ఫంక్షన్ హాళ్లు ఏర్పాటు చేస్తామన్నారు. యువత, పిల్లలకు ఎంతో ఉపయోగకరంగా ఉండేలా అధునాతన హంగులతో స్పోర్ట్స్ థీమ్ పార్క్ ను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పర్చే దిశగా పని చేస్తున్నామన్నారు. పక్కా ప్రణాళికతో భవిష్యత్తులో జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. సమస్యలను ఒక్కొకటిగా అధిగమిస్తూ శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు. అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా ఆదర్శవంతమైన



గచ్చిబౌలి డివిజన్ ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతీ బస్తీ, కాలనీల్లో కోట్ల నిధులు వెచ్చించి మంచినీరు, రోడ్లు, కరెంటు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో నల్లగండ్ల హుడా కాలనీ ఉ పాధ్యక్షులు రంజిత్ పూరి, ప్రధాన సలహాదారుడు భారత్, ప్రధాన కార్యదర్శి భరత్, కార్యదర్శి సుందర్ లాల్, సంయుక్త కార్యదర్శి కృష్ణ మూర్తి, కోశాధికారి దొర బాబు, సీనియర్ నాయకులు. కాశీనాథ్, విశ్వనాథం, ఆకాశ్, హార్ష, జోన్స్, భార్గవ్,స్థానిక నేతలు, నల్లగండ్ల హుడా కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# వార్తలో వాస్తవం లేదు మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం



ఖానాపూర్ ఏప్రిల్ 13(తరణంబ్యూరో)మున్సిపల్ శాఖ పై ఒక పత్రిక రాసిన వార్తలోవాస్తవం లేదని ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం ప్రెస్మీట్లో అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అనవసరంగా తమ పాలకులపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారనీ ఆరోపించారు ఇందులోకొందరు పనీగట్టుకుని వాస్తవాలను వక్రీకరించి పత్రికల్లో ప్రకటన మున్సిపల్ శాఖను బదనా చేయడం సహించేది లేదని అన్నారు ఈ మేరకు చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సత్య హెచ్చరించారు అక్రమ నిర్మాణాలకు వెంచర్లకు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారమే నోటీసులు ఇవ్వడం జరిగిందని రానున్న రోజుల్లో మున్సిపల్ కమిషనర్ శాఖపర చర్యలు తీసుకుంటారని అన్నారు విలేకరుల సమావేశంలో వైస్ చైర్మన్ కావలి సంతోష్ కిషోర్ నాయక్ షబ్బీర్ పాషా పర్మీ సురేష్ తదితరులు పాల్గొన్నారు

# నిబంధనలకు వ్యతిరేకంగా వెంచర్లు , నిర్మాణాలపై కఠిన చర్యలు, మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం

ఖానాపూర్ ఏప్రిల్ 13(తరణం బ్యూరో) ఖానాపూర్ పట్టణంలో కొందరు కావాలని ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేని వెంచర్లు వేస్తూ అనుమతి లేని ఇండ్లు కాంప్లెక్సు లుకడుతున్నా వాళ్లపై కఠిన చర్యలు తప్పవని ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం ఇతర కౌన్సిలర్ లు నాయకులు ఒక ప్రకటనలో అన్నారు దీని పై యధావిధిగా మున్సిపల్ అధికారులు ప్రభుత్వ అనుమతులు కోరడం జరుగుతుంది దీన్ని సాకుగా చేసుకొని మున్సిపల్ అధికారులను మున్సిపల్ ప్రజా ప్రతినిధులను అభాసు పాలు చేసేందుకు కుట్రతో అనుమతులు లేని విషయాన్ని కప్పి పూచ్చి డిటిసిపి అనుమతి లేని వెంచర్లు వేసి ప్లాట్లు అమ్మిన కొందరు రియల్టర్లు ఊర్లో పెద్ద మనుషులు గా చలామణి అవుతున్నరాన్నరు అలాగే కొందరు పెద్ద మనుషులు పాలక వర్గం పై అసత్యపు ఆరోపణలు ప్రచారాలు చేస్తున్నారనీ ప్రకటనలో తెలిపారు దీని వెనుక నడిపిస్తున్నావారెవరో తమకు బాగా తెలుసన్నారుఖానాపూర్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం, ఇలాంటి పుకార్లు మాటలకు అయోమయానికి గురి కావాల్సిన అవసరం లేదనీ అతి త్వరలో అక్రమ కట్టడందారులు అక్రమ వెంచర్ల ను బయట పెడతాం అని అన్నరు ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే ప్రయత్నం చేస్తున్న వారి వలన ఖానాపూర్ పట్టణం లో 11వ వార్డు లో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వెంచర్ లు వేసి ప్లాట్లు వేసి అమ్మడం వలన ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అయ్యప్ప గుడి ముందర ఇండ్లలోకి భారీగా వర్షపు నీరు రావడానికి కారణం అయిందనీ,అలాగే6వ వార్డు లో వేసిన అక్రమ వెంచర్ లో నీరు నిలవడం 7వ వార్డులో జనవసాల్లోకి నీరు రావడం8వ వార్డులో కుంట వద్ద వేసిన వెంచర్ వలన వర్షపు నీరు దారి మళ్ళీ జనవసాల్లోకి నీరు వచ్చి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ అందుకే ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా డిటిసిపి అనుమతులకు అనుగుణంగా ప్లాట్లు వేయాలని మున్సిపల్ అధికారులు అనుమతులు అడుగుతున్నారనీ వివరించారు దీన్ని



తప్పుదోవ పట్టిస్తే భయపడేది లేదనీ, కొత్త ఇండ్లు కడుతున్న వాల్లు లైసెన్సేడ్ ఇంజినీర్ లు మున్సిపల్ శాఖ కు ఆన్లైన్ లో చలన్ కట్టడం ద్వారా అనుమతులు పొందుతారు కానీ కొందరు మున్సిపల్ కార్యాలయనికి అనుమతి కోసం వెళుతున్నాం అని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నా రని అందుకే ఎంతటి వారైనా నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్లు వెంచర్లు వేసిన ఇండ్లు కట్టిన నోటీసులు జారీ చేసి చట్టబద్ధంగా చర్యలు తీసుకుంటాం అని ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం వైస్ చైర్మన్ కావలి సంతోష్,కౌన్సిలర్ లు కిషోర్ నాయక్ కుర్మా శ్రీను,నాయకులు జన్నారపు శంకర్, పరిమి సురేష్,అమనుల్లా ఖాన్,షబ్బీర్ పాషా లు ప్రకటనలో వివరించారు ప్రభుత్వ నిబంధనల మేరకు మెలుగుతూ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో చర్యలూ ఉంటాయని అన్నారు

# అక్రమ మద్యం పట్టివేత

## సీఐ సైదారావు



ఖానాపూర్ ఏప్రిల్ 13(తరణం బ్యూరో) అక్రమంగ మద్యం తరలిస్తున్న ఆటోను పట్టుకోవడం జరిగిందని ఖానాపూర్ సిఐ సైదారావు ఎస్సై లింబద్రీ లు తెలిపారు ఖానాపూర్ పోలీస్ స్టేషన్ సర్కిల్లోని పెంబి నుండి దిమ్మదుర్తి తరలిస్తున్న 23 బీర్ల కాటన్ల ఆటోను పార్లమెంట్ ఎన్నికల తనిఖీల్లో భాగంగా ఏగ్బల్పూర్ వద్ద పట్టుబడిందని తెలిపారు మద్యం విలువ సుమారు 50వేలు ఉంటుందని తనిఖీల్లో ఏఎస్ఐ లౌడియా దేవ్ కానిస్టేబుల్ ముజిబుద్దిన్ తదితరులు పాల్గొన్నారు మద్యంతోపాటు ఆటోను, డ్రైవర్ మల్లేష్ ను అదుపులో తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై లింబాద్రి తెలిపారు

# చేవెళ్ల గడ్డపై కాషాయ జెండా ఎగురవేద్దాం.

## బీజేపీ అసెంబ్లీ ఇంఛార్జి..రవికుమార్ యాదవ్

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 13 (తరణం ప్రతినిధి):చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా శుక్రవారం ఆల్విన్ కాలనీ డివిజన్, ఆల్విన్ కాలనీ ఫేజ్ 2, జలకన్య హోటల్, లాస్ట్ బస్ స్టాప్, ఎల్లమ్మ బండ చౌరస్తాలలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి సోదరిమణి అనిత రెడ్డి, కన్వీనర్ రాఘవేంద్రరావు, కార్యవర్గ సభ్యులు రవీందర్రావు, నరేష్, రామరాజు, మణి భూషణ్, కేశవరావు, నరేందర్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, నర్సింగ్ యాదవ్, నరసింహ చారి, వెంకటస్వామి రెడ్డి, యాదవ రెడ్డి, స్రవంతి, రఘు, జ్యోతి ల వారి సమక్షంలో పాదయాత్ర నిర్వహించి మన దేశ ప్రధాని, నవ భారత నిర్మాత, బడుగు, బలహీన వర్గాల హితం కోరే నేత నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి తీసుకెళ్తూ రేపు జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో సౌమ్యుడు, ఉత్తముడు, బహుముఖ ప్రజ్ఞాశాలి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించవలసిందిగా వారు ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ..మనం గడచిన పదేళ్లలో ఎంతో అభివృద్ధి సాదించామన్నారు, మోదీ అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న గొప్ప వ్యక్తి దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మహా నాయకుడు అని కొనియాడారు. బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కూడా అవే లక్షణాలు ఉన్న వ్యక్తి అని, చేవెళ్ల ప్రజల కోసం గతంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశారని, రేపు రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే మన చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజవర్గాల్లోనూ అభివృద్ధి పథంలో దూసుకు వెళ్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా డివిజన్ పదాధికారులు, మహిళా మోర్చా, యువమోర్చా, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

14.04_Thur-Tharanam 1-8.qxd 4/13/2024 7:07 PM Page 6



# బిపి మండల్ కు భారతరత్న ప్రకటించాలి.

### . భేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 13 (తరణం ప్రతినిధి):వెనుక బడిన వర్గాలనుండి ఒక చదువుకున్న వ్యక్తి తను వచ్చిన సమాజం అభివృద్ధి గురించి నిస్వార్ధంగా నిబద్ధతతో పనిచేస్తే ఎలాంటి మార్పు ఉంటుందో ఉదాహరణే బీపీ మండల్ జీవితం గురించి బీపీ మండల్ వర్ధంతి సందర్భంగా ఆయన జీవితచరిత్ర..బీపీ మండల్ (బిందేశ్వరి ప్రసాద్ మండల్) బీహార్ లోని బనారస్ లో ఒక యాదవ జమిందారీ కుటుంబంలో ఆగస్టు 25, 1918 లో జన్మించారు. మాధేపురా జిల్లాలోని మోరో గ్రామంలో పెరిగారు. మండేపురంలో మండల్ తన ప్రాథమిక విద్యనీ, దర్భాంగాలో ఉన్నత పాఠశాల విద్యనీ పూర్తి చేసారు. పాట్నా కాలేజీలో ఇంటర్మీడియేట్ పూర్తి చేయగా, ఆ తరువాత పై చదువులకై ఆయన కలకత్తా లోని ప్రెసిడెన్సీ కళాశాల చేరారు. దురదృష్టవశాత్తు, ఇంట్లో కొన్ని అనివార్యమ్కెన పరిస్థితుల కారణంగా, ఆయన తన చదువుని విడిచిపెట్టవలసి వచ్చింది. మండల్ తన 23 వ ఏటనే జిల్లా కౌన్సిల్ కి ఎన్నికయ్యారు. అంతేకాకుండా 1945-51 మధ్య కాలములో మాధేపుర డివిజన్ లో జీతం తీసుకోకుండానే జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ గా పని చేసారు. మండల్ రాజకీయ జీవితం భారత జాతీయ కాంగ్రెస్ తో మొదల్కెంది. 1952 లో మొదటిసారి బీహార్ అసెంబ్లీకి ఎమ్మెల్యే గా ఎన్నికయ్యారు. అధికార పక్షములో ఉండి బీహార్ లోని వ్యవసాయ కులానికి చెందిన కుర్మీలపై ఆధిపత్య వర్గ రాజపుత్రులు దాడి చేయడాన్ని నిరసించారు. 1965 లో తన నియోజకవర్గంలో భాగంగా ఉన్న గ్రామమైన పామాలో మ్కెనారిటీలు, దళితులపై పోలీసులు చేస్తున్న అత్యాచారాలప్కె మాట్లాడాలని కోరుకున్నప్పుడు అధికార పక్షములో ఉండి ఈ అంశంప్కె మాట్లాడకూడదని సీఎం ఆదేశిస్తే తన మనస్సాక్షిని చంపుకోలేక ఇతర పార్టీల ఎమ్మెల్యేలు అధికార పార్టీలో చేరడానికి క్యూలు కడుతున్న సంధర్భములో తను నమ్మిన విలువల కోసం ప్రతిపక్ష పాత్ర నిర్వహించడానికి సిద్దమై కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి సంయుక్త సోషలిస్ట్ పార్టీ (ఎస్ఎస్పి) లో చేరారు. ఎస్ఎస్పి రాష్ట్ర పార్లమెంటరీ బోర్డు ఛైర్మన్ గా నియమించబడ్డారు. 1967 ఎన్నికలలో ఎస్ఎస్ పి అభ్యర్ధుల ఎంపికప్కె ఆయన చేసిన కృషి, ఆయన ప్రచారం వల్ల1962 లో కేవలం 7 సీట్లు కల ఆ పార్టీకి, 1967 లో 69 సీట్లుకు పెరిగి బీహార్.లో మొట్టమొదటి కాంగ్రెస్ ఎస్ఎస్.పీ. మంత్రిత్వశాఖ ఏర్పడింది. ఆయన పార్లమెంటు సభ్యుడు అయినప్పటికీ కేబినేట్ మంత్రివర్గంలో తీసుకోబడ్డారు. ఆరోగ్య శాఖ మంత్రిగా పని చేసారు. కానీ పార్టీలో , ప్రభుత్వములో కొన్ని విబేధాలు రావడముతో కాంగ్రెస్ పార్టీ బయటి నుండి మద్దతు ఇవ్వడముతో ఫిబ్రవరి 1, 1968 న బీ.పీ.మండల్ బీహార్ రాష్ట్ర రెండవ బీసీ సీఎం గా పని చేసారు. కాంగ్రెస్ పార్టీ మద్దతు తీసుకుంటూనే రాజీ పడకుండా రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతల అవినీతిపై అయ్యర్ కమీషన్ వేసి విచారణ చేయించిన ధీరుడు. ఆ కమీషన్ నివేదికను బయలుపరచకుండా అప్పటి ప్రధాని ఇందిరాగాంధి స్వయంగా ఒత్తిడి తీసుకువచ్చినప్పటికీ. ప్రధానితో మాట్లాడడానికి నిరాకరించడముతో ప్రభుత్వముపై అవిశ్వాస తీర్మానం పెట్టి నెగ్గడముతో 30 రోజులకే మండల్ తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఈ సంఘటనలో బీహార్ పెత్తందారీ వర్గాల గవర్నర్ పక్షపాత వైఖరి స్పష్టంగా ఉంది, అలాగే మండల్ ప్రభుత్వానికి అతను సృష్టించిన అడ్డంకులు దేశ చరిత్రలో చీకటి అధ్యాయం. మండల్ తరచూ తన మంత్రులకు, “ఓట్లను సంపాదించడానికి కులపరమైన విజ్ఞప్తి సహించవచ్చు, కానీ ప్రభుత్వాల నిర్ణయాలలో ఏ కులతత్వాన్ని సహించవద్దు” అని చెప్పే మండల్ తన ప్రభుత్వములో పరిపాలనలో ఎక్కడా తన కులతత్వాన్ని ప్రదర్శించకుండా పాలించారు.. మార్చి 5, 1967 న సోషిత్ దళ్ ( అణగారిన ప్రజల పార్టీ ) ని స్థాపించారు. 1972 లో తిరిగి శాసన సభకు ఎన్నికై అప్పటి బీహార్ బ్రాహ్మణ ముఖ్య మంత్రి, పాండే మిథిలా యూనివర్సిటీ పేరుతో అందులో కింది ఉద్యోగి నుండి వైస్ ఛాన్సలర్ వరకు ఒకే కులం వారితో నింపాలనే ప్రయత్నాలని వ్యతిరేకించి దానిపై నిలదీశారు. ఆ తర్వాత 1974 లో ఎమ్మెల్యే సభ్యత్వానికి రాజీనామా చేసి జయప్రకాష్ నారాయణ నేతృత్వములో నడుస్తున్న అవినీతి వ్యతిరేక ఉద్యమములో పాల్గొన్నాడు. ఎమర్జెన్సీ తర్వాత ఏర్పాటైన జనతా ప్రభుత్వం ఇందిరా గాంధీని డిబార్ చేయాలని అధికార పార్టీ సభ్యులు తెచ్చిన తీర్మానాన్ని మండల్ వ్యతిరేకించారు. మండల్ తన రాజకీయ జీవితంలో సోషలిస్ట్ రాజకీయాల ఆలోచనపరుడిగా పని చేసారు. జనవరి 1, 1979 న జనతా ప్రభుత్వం కాలములో ఏర్పాటు చేసిన రెండవ వెనకబడిన తరగతుల కమీషన్ ఛైర్మన్ గా బీపీ మండల్ భాధ్యతలు చేపట్టారు. ఈ కమీషనులో బీ.పీ.మండల్ ఛైర్మన్ గా ఆర్.ఆర్ భోలే , దేవాన్ మోహాన్ లాల్, దీన బంధు సాహు, కేసుబ్రహ్మణ్యంలు సభ్యులుగా ఎస్.ఎస్.గిల్ సెక్రెటరీ గా కమీషన్ ఏర్పడింది. నవంబర్ 5, 1979 న దీన బంధు సాహు ఆరోగ్యం సహకరించక పోవడముతో ఆయన స్థానములో ఎల్.ఆర్ . నాయక్ (దళితుడు ) సభ్యుడుగా చేరిండు. ఈ కమీషనుకి తన రిపోర్ట్ నివేదించడానికి కేవలం 11 నెలల సమయం ఇవ్వబడింది అనగా డిసెంబర్ 31, 1979 నాటికి తన నివేదికని అందజేయాలి. మార్చ్ 21 , 1979 రోజు అప్పటి ప్రధాని మొరార్జీ దేశాయి డిల్లీలో కమీషన్ కార్యాలయ ప్రారంభోత్సవం చేసారు. బీ పీ మండల్ తన బృందముతో పని ప్రారంభించాలంటే అనేకమైన ఇబ్బందులని ఎదుర్కోవాల్సి వచ్చింది. సెక్రెటరీ, పరిపాలనాధికారి, కొద్ది మంది స్టెనోస్ తోనే 1979 జూన్, జులై నుండి పని ప్రారంభమైంది. మిగతా సిబ్బంది రిక్రూట్మెంట్ కి మరో నాలుగు నెలలు పట్టింది. కమీషన్ తన పనిలో పూర్తీ స్థాయిలో నిమగ్నం కాగానే ఆగష్ట్ 1979 లో మొరార్జీ దేశాయి ప్రభుత్వం పడిపోయింది.దేశమంతా తిరుగుతున్న కమీషనుకి ఆ కాలములోనే తొమ్మిది రాష్ట్రాల అసెంబ్లీలు రద్దై తిరిగి ఎన్నికల్లో ఆ రాష్ట్రాలు బిజీ అయి ఉన్నాయి. బీ పీ మండల్ అభ్యర్ధన మేరకు రిపోర్ట్ అందించే గడువు మరో ఏడాది పెంచబడింది. దేశమంతా తిరుగుతూ అన్ని రాష్ట్రాలు , కేంద్రపాలిత ప్రాంతాలకి ప్రశ్నావళులు ఇవ్వబడినయి. సమయాభావం, అననుకూల పరిస్థితుల దృష్ట్యా ఈశాన్య రాష్ట్రాలకి కమీషన్ వెళ్ళలేకపోయింది. పలువురు ఆరవ, ఏడవ లోకసభ సభ్యులు, రాజ్యసభ సభ్యులు, వివిధ రాష్ట్రాల శాసన సభ్యులు, ఉద్యమ సంస్థలు, వేల కొద్ది సామాజిక కార్యకర్తలు, సాధారణ జనం కమీషన్ ముందు హాజరయ్యారు. కమీషన్ అనేక శ్రమలకోర్చి ఐఐఎమ్ బెంగళూరు, సెన్సస్ రిజిస్ట్రార్ డిల్లి, జేఎన్యూ ఇతర యూనివర్సిటీలు, టాటా బ్ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్, ముంబాయిల నుండి సమాచారం సేకరించింది. కమీషన్ రిపోర్ట్ డ్రాఫ్టింగ్ లో సెక్రెటరీ ఎస్.ఎస్. గిల్ చాల శ్రమ తీసుకున్నాడు. ఒక రకంగా చెప్పాలంటే అనేక ఇబ్బందులు, అడ్డంకులు ఎదురైనప్పటికి భారత రాజ్యంగ రచనలో బాబా సాహెబ్ పడిన శ్రమ తీరుగానే ఈ రెండవ జాతీయ ఓబీసీ కమీషన్ రిపోర్ట్ తయారీలో బీపీ మండల్ శ్రమపడ్డరు. రిపోర్ట్ నివేదించే సమయానికి మండల్ ఆరోగ్యం దెబ్బతిన్నది. బలహీన వర్గాల పట్ల ఆయానకున్న నిబద్ధతే కార్యాన్ని సమర్ధవంతంగా పూర్తీ చేయించగలిగాయి. చివరికి డిసెంబర్ 31, 1980 న బీపీ మండల్ కమీషన్ ఓబీసీల కోసం చేయవలిసిన 40 సిఫార్సులు సూచిస్తూ అప్పటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డికి (ప్రభుత్వానికి )తన నివేదికని సమర్పించింది. కానీ అప్పటికే జనతా పార్టీ ప్రభుత్వం పడిపోవడంతో మండల్ సిఫార్సుల అమలు మూలన పడింది. దేశవ్యాప్తంగా బీసీలంతా కలిసి మండల్ కమీషన్ నివేదికని అమలు పరచాలనే డిమాండ్ తో 1981 సెప్టెంబర్ 11న “ నేషనల్ యూనియన్ ఆఫ్ బ్యాక్వర్డ్ క్లాసెస్ “ అనే సంస్థని స్థాపించుకున్నారు. బీహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకూర్ (నాయి బ్రాహ్మణ) దీని వ్యవస్థాపకులు. మండల్ కమీషన్ నివేదికని అమలుపరచాలని పెరియార్ ద్రావిడ కజగం ఉద్యమ వారసుడు వీరమణి వందకి పైగా సమావేశాలు నిర్వహించారు. 1990 ఆగస్టు 7 తేదీన తొలి భారత బ్రాహ్మణేతర ప్రధాని వీ.పీ.సింగ్ తమ జనతాదళ్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కాన్షీరామ్ మండల్ అమలు కరోయా కుర్సీ ఖాళీ కరో (మండల్ సిఫార్సులను అమలు చేయండి లేదా గద్దె దిగిపోండి) అంటూ చేసిన డిమాండ్ వల్ల పార్లమెంట్ లో విపి సింగ్ ప్రభుత్వం, మండల్ కమీషన్ సూచించిన 40 సిఫార్సులల్లో ఒక్కటైన “బీసీలకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలల్లో 27 శాతం రిజర్వేషన్” కల్పిస్తున్నట్లు ఆగష్ట్ 7, 1990 న ప్రకటించారు. బీసీల విషయంలో చేసిన ప్రకటనపై ప్రభుత్వానికి మద్దతిస్తున్నవారు మద్దతు

ఉపసంహరించు కోవడంతో వీపీ సింగ్ ప్రభుత్వం పడిపోయింది. మండల్ కమీషన్ సిఫార్సులన్నీ పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రతి ఏడు ఆగష్ట్ 7 ని ‘ మండల్ డే‘ గా జరుపుకుంటున్నాము. ఆయన కేవలం 61ఏళ్ల వయస్సులో క్రియాశీలక రాజకీయాలను విడిచిపెట్టారు. అలాగే తన నివేదికను అడ్డుపెట్టి దాని నుండి వ్యక్తిగతంగా ఎటువంటి రాజకీయ ఫలితాలని ఆశించలేదు. (నేటి ఉద్యమకారులకు ఆదర్శంగా)ఏప్రిల్ 13, 1982 న పాట్నాలో మరణించే నాటి వరకు తను నమ్మిన విలువలకు కట్టుబడి ఉన్నా గొప్ప సోషలిస్టు యోధుడు మహనీయ మండల్. బీసీలు విద్యా ఉద్యోగ, సామాజిక,రాజకీయ, ఆర్థిక రంగాలలో తమ న్యాయమైన సమాన వాటా పొందేలా అలాగే మిగిలిన 39 సిఫార్సులు అమలు అయ్యేలా ఉద్యమించి సాధించినప్పుడే బీ.పీ.మండల్ కి మనమిచ్చే సరైన నివాళి. భారత ప్రభుత్వం అప్పటి వరకు ఉద్దేశ పూర్వకంగా విస్మరించిన నవభారత నిర్మాత బాబా సాహెబ్ అంబేడ్కర్ కి 1991 లో అయన శత జయంతి సందర్భంగా అప్పటి జనతాదళ్ ప్రభుత్వం “భారత రత్న“గా ప్రకటించింది.భారత ఓబీసీ జాతి మహనీయుడైన బీ పీ మండల్ ని వర్ధంతి సందర్భంగా ప్రస్తుత ప్రభుత్వం గుర్తించి “ భారత రత్న“గా ప్రకటించాలి. అలాగే మండల్ కమీషన్ 39 సిఫార్సు లను అమలు పరచాలి కేంద్ర ప్రభుత్వాన్ని. కోరుచున్నది.

# కొండా విశ్వేశ్వర్ రెడ్డి నిత్యం అందుబాటులో ఉంటాడు

### నిస్వార్ధంతో ప్రజా సేవ చేస్తాడు..రవికుమార్ యాదవ్



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 13 (తరణం ప్రతినిధి):బిజెపి చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేస్తారు అని రవి కుమార్ యాదవ్ తెలిపారు. శనివారం నియోజకవర్గంలోని హైదర్ నగర్ డివిజన్ భాగ్యనగర్, హెచ్ఎంటి శాతవాహన, హెచ్ ఎమ్ టి హిల్స్, నాగార్జున హోమ్స్, నిజాంపేట్ రోడ్, అల్లాపూర్ సొసైటీ కాలనీలలో స్థానిక కార్యవర్గ సభ్యులు రవీందర్ రావు, నరేష్, నవీన్ గౌడ్, వెలగల శ్రీనివాస్, కృష్ణంరాజు, శేషయ్య, అరుణ్, వేణుగోపాల్ యాదవ్, కేశవ్, సీతారామరాజు, వీరాచారి, ఎమ్ కె దేవ్, సునీల్ రెడ్డి, వీరు యాదవ్, నాగరాజు కృష్ణ, బాలాజీ, నర్సింగ్, సైదమ్మ, జ్యోతి, దుర్గ రాజేశ్వరి తదితరులతో కలిసి రవి కుమార్ యాదవ్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ..ప్రజాసేవ కోసమే కొండా విశ్వేశ్వర్ రెడ్డి రాజకీయాల్లోకి వచ్చారని మే 13న జరగనున్న లోకె సభ ఎన్నికల్లో అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు మాటలకు కాలం చెల్లిందన్నారు. తెలంగాణ ప్రజలను ఆ పార్టీ గ్యారెంటీ ల పేరు చెప్పి మోసం చేసిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు నోటికొచ్చిన వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ పార్టీకి ఈసారి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని కుమార్ యాదవ్ అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రుణమాఫీ చేస్తాను అని రేవంత్ రెడ్డి ఎందుకు మాట తప్పారని ఆయన నిలదీశారు. ఇక గత సిఎం కేసీఆర్ కేంద్ర ప్రభుత్వం నిధులతో గ్రామాల్లో పనులు చేపట్టి తానే నిధులు ఇచ్చినట్టుగా తప్పుడు ప్రచారం చేసుకున్నారని కుమార్ యాదవ్ ఆరోపించారు. గ్రామాల్లోని రైతు వేదికలు, వైకుంఠధామాలు, అంతర్గత రోడ్లకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించిందని ఆయన అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం నిధులు పంపిస్తేనే కెసిఆర్ ఆ పనులన్నీ చేయగలిగారని చెప్పారు. నరేంద్ర మోడీ నిబద్ధత కలిగిన నాయకుడని మరోసారి ఆయనను ప్రధానమంత్రిని చేయడానికి ప్రతి ఒక్కరూ కలిసి రావాలని రవి కుమార్ యాదవ్ కోరారు, ఐదు వందల సంవత్సరాలుగా సాధ్యం కానీ అయోధ్య ఆలయాన్ని నిర్మించిన ఘనత నరేంద్ర మోడీ కి మాత్రమే తగ్గుతుంది అన్నారు. నరేంద్ర మోడీ దేశ రక్షకుడని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ డివిజన్ అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా పద అధికారులు, బీజేవైఎం, మహిళా మోర్చా,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్



పఠాన్ చేరు, ఏప్రిల్ 13 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గంలోని అమీన్ పూర్, బీరంగూడ, ఇసుక బావి, రాఘవేంద్ర కాలనీ లో శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ తల్లి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మల్లేష్, ఉపాధ్యక్షులు అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు గోపి, కార్యదర్శులు పాండు రంగారావు యాదవ్, బి ఎన్ స్వామి, నెంబర్ ప్రవీణ్ యాదవ్ విద్యావంతుల వేదిక సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, గోకుల్ శివకుమార్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు బేరి రామచందర్ యాదవ్ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని మాట్లాడుతూ..ఆ అమ్మవారి వారి కరుణకటాక్షాలు అందరి మీద ఉండాలని అందరూ ఆయురారోగ్యాలతోటి సుఖసంతోషాలతోటి చల్లగా జీవించాలని, సకాలంలో వర్షాలు పడాలని, పాడిపంటలు బాగుండాలని దేశ ప్రజలందరినీ చల్లగా చూడాలని వేడుకున్నారు కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు కుమార్ యాదవ్, కృష్ణ ముదిరాజ్, రాజు, అశోక్, దామోదర్, రాజేందర్, రాఘవేంద్ర కాలనీ సభ్యులు, పెద్దలు, మహిళలు, యువజన నాయకులు, చిన్నారులు, పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# నఖిలి ఐదు వందల నోట్లను చలామణి చేస్తున్న ముఠాను అరెస్ట్ చేసిన పోలీసులు

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 13 (తరణం ప్రతినిధి):సైబరాబాద్ పరిధిలో చట్ట వ్యతిరేక చర్యల్లో భాగంగా నకిలీ ఐదు వందల నోట్లను చలామణి చేస్తున్న ముఠాను శంషాబాద్ ఎస్ ఓటి బృందం మైలార్దేవ్ పల్లి పోలీసులతో కలిసి అరెస్టు చేశారు. ఎస్ఓటి కథనం ప్రకారం, నిందితులు గంగరాజు, అభినందన్ సులభంగా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకుని రెండు నెలల క్రితం మహారాష్ట్రకు చెందిన సచిన్ పవర్ ఫేస్ బుక్ లో పోస్ట్ చేసిన వీడియోని చూసి వారిని సంప్రదించారు. ఈ మేరకు వారు కొద్ది రోజుల క్రితం మహారాష్ట్రలోని నందూర్ భార లోని చద్వేల్ కు వెళ్లి సచిన్ పవర్, సురేష్ పవార్ లను కలుసుకొని నకిలీ నోట్లను పరీక్షించడానికి పది నోట్లను కొనుగోలు చేసి సికింద్రాబాద్ చేరుకొని, లక్కీ అనే వ్యక్తిసహాయంతో ఐదు నోట్లు మార్కెట్లో మార్పిడి చేయించి సులభంగా మారుతున్నాయని గ్రహించి, 3.5 లక్షలు చెల్లించి వారి నుండి 17 లక్షల నకిలీ నోట్లను తీసుకున్నారు. ఈ క్రమంలో నిందితుడు గంగరాజు పోలీసుల తనిఖీలు ఎక్కువగా ఉన్నాయని గ్రహించి, కొన్ని నకిలీ నోట్లను బెంగళూరు, తమిళనాడు లోని తిరుపూరుకు చెందిన రవి అనే వ్యాపారికి ఇవ్వడానికి ప్రయత్నించాడు కానీ ఒప్పందం కుదరలేదు. అక్కడినుండి సికింద్రాబాద్ చేరుకొని లాడ్జిలో ఉన్నాడు. పథకం ప్రకారం మల్కాజిరి లోని సాయిరాం థియేటర్ సమీపంలో తెలిసిన వ్యక్తి నరేష్ సహాయంతో మోటార్ సైకిల్ ను అద్దెకి తీసుకొని నకిలీ నోట్లను విక్రయించేందుకు మైలార్ దేవర్ పల్లి పిఎస్ పరిధిలో మెహఫిల్ రెస్టారెంట్ కి చేరుకున్నారు. ఈ మేరకు విశ్వసనీయ సమాచారం అందుకున్న శంషాబాద్ ఎస్ఓటి బృందం, మైలార్ దేవరపల్లి పోలీసులు నిందితుని పట్టుకొని 6.65 విలువైన నకిలీ నోట్లను స్వాధీనం చేసుకున్నారు. ప్రజలకు సలహా: ఐదు వందల రూపాయల నోటు




పై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అని ఉండవలసిన చోట చిల్డ్రన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అని ముద్రించారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలి. నగదు పట్ల అప్రమత్తంగా వ్యవహ రించాలని పోలీసులు సూచించారు. మైలార్ దేవరపల్లి పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# గౌతమ బుద్ధ, అంబేద్కర్ విగ్రహాల విగ్రహ ఆవిష్కరణ

### ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



ఖానాపూర్( కడం ) ఎప్రిల్ 13(తరణం బ్యూరో) రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్, గౌతమ బుద్ధుడు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలనీ ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.శనివారం కడం మండలంలోని కొత్తమద్దిపడగ గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్, గౌతమ బుద్ధుడు విగ్రహల ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్, బుద్ధుడి విగ్రహనికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు.ఆ మహనీయుడి సిద్ధాంతాలను, ఆలోచనలను నిత్య జీవితంలో పాటించినప్పుడే అదే ఆ మహనీయునికి మన మిచ్చే బహుమానమని అన్నారు.ప్రతి ఒక్కరూ ఉన్నత చదువులు చదువుకోవాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఆ మహనీయులు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలన్నారు.ఈ కార్యక్రమంలో అదిలాబాద్ పార్లమెంటు అభ్యర్థి ఆత్రం సుగుణ కాంగ్రెస్ పార్టీ నాయకులు దుర్గా భవాని,దళిత, బహుజన సంఘాల నాయకులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

14.04_Thur-Tharanam 1-8.qxd 4/13/2024 7:07 PM Page 7



# పేద కుటుంబంలో మెరిసిన ఆణిముత్యం



కడప ఏప్రిల్ 13 (తరణం విలేకరి) 2024 ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో టాప్ మార్కులు నిలిచిన ఆణిముత్యం వివరాల్లోకెళ్తే కడప టౌన్ కోపరేటివ్ కాలనీలో నివాసం ఉంటున్న షేక్ మున్వర్ భాష డైలీ వర్కర్ పనిచేస్తూ అబ్బాయిని క్రమశిక్షణతో పెంచుతూ అబ్బాయికి పెద్దలపట్ల గౌరవం గురువుల పట్ల మర్యాద భావంతో పదవ తరగతి ఆర్తి హెూమ్ నందు చదివి స్కూల్ ఫస్ట్ రావడం జరిగినది, ఇప్పుడు ఇంటర్మీడియట్ రిజల్ట్ లో 470 కి 463 సాధించి తల్లిదండ్రులకు గురువులకు విధేయుడిగా నిలిచాడు ఈ రిజల్ట్ మా అబ్బాయి చదువు చెప్పిన, శ్రీ చైతన్య విద్యాసంస్థల గురువులకు మా అబ్బాయి వినయ విధేయతలకు నిదర్శనమని మున్వర్ భాష ఒక ప్రకటనలో తెలియజేశారు మంచి ఫలితాలను కైవసం చేసుకుని మంచి ఉద్యోగానికి ఎంపిక కావాలని కన్నతండ్రిగా నా అభిప్రాయాన్ని తెలియజేశాను

## పి.హెచ్.సి లో కాన్పు ఐన తల్లులకు ఆరోగ్య ఆసరా ద్వారా నగదును ఖాతాలో జమ చేయాలి. డి.ఎమ్.హెచ్.ఓ డాక్టర్ కొండయ్య



రాయచోటి ఏప్రిల్ 13 తరణం ప్రతినిధి కలకడ పి.హెచ్.సి ని అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ( డి..ఎమ్.హెచ్.ఓ) డాక్టర్ కొండయ్య సాధారణ తనిఖీ చేశారు.తనిఖీ లో భాగంగా ఆస్పత్రి లో దస్త్రాలను పరిశీలించారు. ఫార్మసీ స్టోర్ లోని బిన్ కార్డ్స్ వెరిఫై చేశారు. వడదెబ్బ పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు.ఆస్పత్రి అభివృద్ధి కమిటీ నిధులు ప్రోటోకాల్ ప్రకారం ప్రతీ నెలా సమావేశాలు నిర్వహించి నిధులు ఖర్చు చేయాలని అదే సమయంలో ఎస్.ఓ.ఈ లు జిల్లా కార్యాలయంలో సమర్పించాలని ఆదేశించారు. కాన్పులు పి.హెచ్.సి లో జరిగినప్పుడు ఆరోగ్య శ్రీ పథకం కింద సీనియర్ అసిస్టెంట్ లు ప్రీ ఆథ్ చేయించి ఆసరా పథకం ద్వారా రూ 5000/- లబ్ధిదారులకు ఖాతాలో జమ అయ్యేవిధంగా చూడాలని ఆదేశించారు.ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లలో పనిచేసే సి.హెచ్.ఓ లు ప్రతీ రోజు ఓ.పి సేవలు డ్రగ్స్ స్టేటస్ యాప్ లో అప్డేట్ చేయాలని బుధవారం నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించి ఫలితాలు యాప్ లో నమోదు చేసి అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఎండలు,వడగాలులు ఎక్కువగా ఉన్నందున సచివాలయంలో పనిచేసే ఏ. ఎన్. ఎమ్ లు,ఆరోగ్య మందిర్ లో పనిచేసే సి.హెచ్.ఓ లో బృంద సమావేశాలు నిర్వహించి వడదెబ్బ కు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. అన్నిఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లలో ప్రోటోకాల్ ప్రకారం ఉండవలసిన మందులు ఉండేలా చూసుకోవాలి మరియు ప్రజలకు చేయాల్సిన పరీక్షలు అన్నియు అందేలా చూడాలని కోరారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లకు కేటాయించిన జన ఆరోగ్య సమితి నిధులు మార్గదర్శకాల ప్రకారం సి.హెచ్.ఓ లు సమావేశాలు నిర్వహించి నిధులు ఖర్చు చేసుకోవాలని ఆదేశించారు.

## వైభవంగా పసుపు దంచే కార్యక్రమం నిర్వహణ



ఒంటిమిట్ట ఏప్రిల్ 13 తరణం విలేఖరిప్రసిద్ధిగాంచిన కడప జిల్లా ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో కోదండ రాముని బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 17వ తేదీ నుండి 25వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా టీటీడీ అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. ఈ క్రమంలో శనివారం ఒంటిమిట్ట కోదండ రామాలయంలో పసుపు దంచే కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా చేపట్టారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక వేదికపై సీతారామ లక్ష్మణ ఉత్సవ మూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించారు. వేదికపై వారిని ఏర్పాటు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు వీణా రాఘవాచార్యులు, మనోజ్, శ్రావణ్ తదితర పురోహితులు విశ్వక్సేన పూజ, వాసుదేవ పుణ్యాహవాచనం, శ్రీయుత శ్రీ సూత్ర పారాయణం నిర్వహించారు. అనంతరం నివేదన, మహా మంగళ హారతులు నిర్వహించారు. చతుర్వేద ఆస్థానం నిర్వహించారు. ఓం నమోవెంకటేశారు. ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయం నందు బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఈనెల 22 జరగబోయే సీతారాములులి స్వామి వారి కళ్యాణోత్సవముకు తలంబ్రాలలో వేసేందుకు పసుపు దంచే కార్యక్రమం మొదలుపెట్టారు ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈఓ నటేష్ బాబు, ఆలయ ఇన్స్పెక్టర్ నవీన్, ఆలయ సూపరెంటెంట్ హనుమంతయ్య, విజిలెన్స్ ఆఫీసర్ గంగులయ్య టిటిడి అధికారులు భక్తులు పాల్గొన్నారు.

# ఉరిమే ఉత్సాహం... ఉక్కు సంకల్పంగా.

### శ్రీకాంత్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లి ఏప్రిల్ 13 తరణం విలేఖరిభారీ జనసందోహం మధ్య.. ఆత్మీయ ఆదరాభిమానాలు.. కర్పూర హారతుల స్వాగతాలతో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంఎల్ఏ రమేష్ కుమార్ రెడ్డి లకు నీరాజనాలు పలికిన నూలివీడు జనం.గాలివీడు మండలం నూలివీడు లో నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన.ఉరిమే ఉత్సాహం... ఉక్కు సంకల్పంతో ముందుకు సాగుతున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అభిమానులకు ఆర్ ఆర్ రూపంలో లభించిన తోడు ఉప్పెనై ఊరూరా జగనన్న జెండాలతో ఉరకలెత్తుతోంది.. భారీ జనసందోహం మధ్య.. ఆత్మీయ ఆదరాభిమానాలు,, ఇంటింటా మహిళల కర్పూర హారతుల స్వాగతాలతో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంఎల్ఏ రమేష్ కుమార్ రెడ్డి లకు నూలివీడు గ్రామ ప్రజలు నీరాజనాలు పలికారు. శనివారం గాలివీడు మండలం నూలివీడులో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంఎల్ఏ రమేష్ కుమార్ రెడ్డి లు నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి మండల వాసుల నుంచి విశేష స్పందన లభించింది. శ్రీకాంత్ రెడ్డి, రమేష్ రెడ్డి లు



నూలివీడులో ఇంటింటి ప్రచారం నిర్వహించి, సంక్షేమ పాలన అందాలంటే జగన్ ను మరోసారి సీఎం ను చేయాలని, ఫ్యాను గుర్తుకు ఓట్లు వేయాలని ఓటర్లనుఅభ్యర్థించారు.

# తెలుగుదేశం పార్టీ గెలిపించండి

### వచ్చేఎన్నికలతరువాతఅభివృద్ధి ఫలాలు అందుకోండి ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఆర్.మాధవిరెడ్డి

కడప ఏప్రిల్ 13 (తరణం విలేకరి)టీడీపీని ఆదరించి అభివృద్ధి ఫలా లను ఆదుకోండని ఎన్డీఏ కూట మి కడవ అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి ఆర్.మాధవిరెడ్డి పేర్కొ న్నారు. శనివారం కడప నగరంలోని 45వ డివిజన్ లోని చెమ్ము మియా పేటలో బాబు ష్యూరిటీ.. భవిష్య త్తుకు గ్యారెంటీ కార్యక్రమం 45వ డివిజన్ ఇన్చార్జి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ నంద ర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మాధవిరెడ్డి చెమ్ము మియాపేట లో ఇంటింటికి ఆమె తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి సంక్షేమ పథకాలు గురించి వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆడబిడ్డ నిధి ద్వారాప్రతి మహిళకు నెలకు రూ.1500లు ఆర్థిక సహాయం, మహాశక్తితల్లికి వందనం ద్వారా సంవత్సరానికి రూ.15000లు, రేషన్ కార్డు ఉన్న ప్రతి మహిళకు మహిళకు మూడు ఉచిత సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ప్రతి సంవత్సరము రైతులకు రూ.20వేలు ఆర్థిక సహాయం ప్రతి ఇంటికి రక్షిత తాగునీరు కింద కుళాయి ద్వారా సరఫరా, 20 లక్షల మందికి ఉపాధి, నెలకు రూ.3000లు నిరుద్యోగ భృతి, బీసీల పురోగతికి పట్టం, రక్షణ చట్టం, పూర్ టు రిచ్ ఐదేళ్లలో పేదల ఆదాయంరెట్టింపు చేసే విధంగా చంద్రబాబు ప్రణాళిక రూపకల్పన చేశారని ఆమె ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాలు ద్వారా



ఏడాదికి రూ.1.22 లక్షలు అందుతాయని ఆమె ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో 45 డివిజన్ ఇన్చార్జి రాజశేఖరరెడ్డితో పాటు టిడిపి యువ నాయకులు అంజిబాబు, రాజు, ప్రసాద్, బీజేపీ కడవ అసెంబ్లీ ఇన్చార్జి అమర్నాథ్రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు మాతయ్య, పెద్ద ఎత్తునా టిడిపి జనసేన, బీజేపీ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల జీవితాల్లో మార్పు వైఎస్ఆర్సిపి తోనే సాధ్యం.

### ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్సీ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి.

మదనపల్లి ఏప్రిల్ 13, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) పేదల జీవితాల్లో మార్పు ను తీసుకు రావడం వైఎస్ఆర్సిపి తోనే సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి అన్నారు. శనివారం మదనపల్లి పట్టణం 21వ వార్డు లో ఏపీఎండిసి చైర్ పర్సన్ షమీం అస్లాం, మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి, డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు నూర్ అజాం, జింక చలపతి, మరియు కౌన్సిలర్లు వైఎస్ఆర్సిపి ప్రజాప్రతినిధుల తో కలసి విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుసుకొని ఐదేళ్ల కాలంలో అందిన సంక్షేమ పథకాలు చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ ప్రజలను చైతన్యవంతులు చేశారు. అంతేకాకుండా పట్టణ పేదలకు జగనన్న ప్రభుత్వం పెద్ద ఎత్తున జగనన్న ఇండ్లు మంజూరు చేయడంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేసిందన్నారు. పట్టణ ప్రజలకు వైద్యాన్ని చేరువ చేయడంలో ప్రాధాన్యత ఇవ్వడం తో పాటు విద్యకు పెద్దపీట వేసిన విషయాలను గుర్తు చేశారు. మదనపల్లె కు మెడికల్ కళాశాలను మంజూరు చేయడం జగనన్న ప్రభుత్వానికి సాధ్య మైందన్నారు. బీటీ కళాశాలను యూనివర్సిటీగా అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేశారన్నారు. మరోవైపు జాతీయ రహదారులతో మదనపల్లి పట్టణాన్ని అనుసంధానించడం వేగంగా పనులు కొనసాగుతున్న విషయాలను వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి మాట్లాడుతూ విజ్ఞులైన ప్రజలు అన్ని విషయాలను పరిగణలోని తీసుకొని వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్, ఎంపీ అభ్యర్థి మిథున్ రెడ్డి ఓటు వేసి గెలిపించాలని కోరారు. పనులు చేసే ప్రభుత్వానికి అండగా ఉంటే మరింత అభివృద్ధి చేయడంజరుగుతుందని చెప్పారు. షమిమ్ అస్లాం మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి అన్ని



సామాజిక వర్గాలకు సమ ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు కులమత రాజకీయాలకు అతీతంగా పట్టణ పేదల అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. పేదరిక నిర్మూలన కోసం మహిళల ఆర్థిక స్వావలం బనకు జగనన్న ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. మనుజా రెడ్డి మాట్లాడుతూ వైయస్ఆర్సీపీ పాలనలో ప్రతి కుటుంబం ఆర్థిక ప్రయోజనాలను అందుకోవడంతో పాటు భరోసా కల్పించిందన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి, కౌన్సిలర్లు ఇర్ఫాన్, షర్మిల భాను, సుగుణ, ఈశ్వర్ నాయక్, ముబీనా, సలీమ్, రఫీ, అంజజేయులు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాగిశెట్టిపల్లె పంచాయతీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే తనయుడు శెట్టిపల్లి అశోక్ కుమార్ రెడ్డి [బాబ్జి]

బ్రహ్మంగారి మఠం, ఏప్రిల్ 13(తరణం విలేఖరి) :రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పేద, బడుగు, బలహీన వర్గాల తోపాటు అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగి ఉంటేనే వచ్చేనెల జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మీ పవిత్రమైన ఓటును వేసి అభివృద్ధి, సంక్షేమ ప్రదాత వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేయవలసిన బాధ్యత మీ అందరిపై ఉందని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి తనయుడునియోజకవర్గ వైసీపీ యువ నాయకులు శెట్టిపల్లె అశోక్ కుమార్ రెడ్డి (బాబ్జి) పేర్కొన్నారు. శనివారం మండలంలోని నాగిశెట్టిపల్లె పంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాలలో విస్తృతంగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వీరితోపాటు జడ్పిటిసి రామగోవింద రెడ్డి, ఎంపీపీ వీరనారాయణ రెడ్డి, సహకార పరపతి బ్యాంకు చైర్మన్ నేలటూరు సుబ్బారెడ్డి, మండల వైసీపీ అధ్యక్షులు మేకల రత్నకుమార్ యాదవ్ ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో పేద ప్రజల కోసం మహత్తర మైన ఎన్నో సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన ఏకైక ప్రభుత్వం వైసీపీ మాత్రమేనని వారు అన్నారు. అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి వైసీపీ ప్రభుత్వం ద్వారా లబ్ధి పొంది ఉంటేనే ఓటు వేయమని అడగటం వారి నిజాయితీని ప్రజలు గుర్తించవచ్చన్నారు. ఇలాంటి సంక్షేమ పథకాలతో పాటు మరెన్నో రాష్ట్రంలో అమలు జరగాలంటే మరలా జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎంతో అవసరం ఉన్నారు.గత ఎన్నికల్లో చెప్పిన హామీలు గానీ, చెప్పని హామీలు గానీ ఎన్నో నెరవేర్చిన ప్రభుత్వం దేశంలోనే ఎక్కడా లేదన్నారు. చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను గుర్తించిన విపక్షాలు ఓటమి భయంతోనే టీడీపీ, జనసేన, బిజెపి ఒక్కటిగా కలిశాయని వారన్నారు. అభివృద్ధిని



సంక్షేమ పథకాలను కోరుకునే ప్రజలు తప్పనిసరిగా వైసీపీ గెలుపుకు కృషి చేయాలని ఇంటింటి ప్రచారంలో ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అనంతరెడ్డి, వైస్ ఎంపీపీ రాజా నాయుడు, డైరెక్టర్ మన్యం శంకర్ రెడ్డి, పాలరామిరెడ్డి, గాజుల రామయ్య, సుబ్బరాజా తో పాటు మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఫేక్ న్యూస్ పై.. ఫోకస్

## -నకిలీ కథనాల ప్రచురణ, ప్రసారం ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించడమే
## -జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్ రామరాజు



కడప, ఏప్రిల్ 13 (తరణం బ్యూరో) : సార్వత్రిక, లోక్ సభ ఎన్నికల సమయంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ లో భాగంగా సోషల్ మీడియాలో ప్రసారమయ్యే కథనాలపై ఎన్నికల కమీషన్ ప్రత్యేక దృష్టి సారించి పర్యవేక్షిస్తోందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఎన్నికల కమీషన్ ఆదేశానుసారం ఎలెక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం) లా ఆర్డర్, ఎన్నికల సమగ్రత, ఎన్నికల ప్రణాళిక/నిర్వహణ తదితర అంశాలపై నకిలీ కథనాల ప్రచురణ, ప్రసారాన్ని ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించడంగా పరిగణించబడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు..ద్వేషపూరిత ప్రసంగం, తప్పుడు సమాచారం , నకిలీ వార్తలు మొదలైన సందేశాలు సోషల్ మీడియాలో ప్రసారం అయితే.. అలాంటి వాటిని చట్టవ్యతిరేకమైన సందేశాలుగా గుర్తించి.. సంబంధిత సందేశాలను పోస్టు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.. ఎలాంటి సందేశాలు ఎలాంటి చట్ట వ్యతిరేకతకు దారితీస్తాయి, అందుకు కారకులైన వారికి చట్టపరంగా ఏయే సెక్షన్లు వర్తిస్తాయి ? అనే వివరాలు ఈ క్రింది విధంగా ఉంటాయని కల్యెక్టర్ తెలిపారుఐపీసీ 505 : ఈ సెక్షన్ క్రింద ప్రజా దుష్ప్రచారానికి దారితీసే ప్రకటనలు, సందేశాలు (1) ఎవరైనా ఇతర తరగతి లేదా కమ్యూనిటీకి వ్యతిరేకంగా ఏదైనా నేరానికి పాల్పడేటటువంటి ఇతర వర్గాన్ని లేదా సంఘాన్ని ప్రేరేపించే ఉద్దేశ్యంతో.. ఏదైనా ప్రకటన, పుకారు లేదా నివేదికను చేసినా, ప్రచురించినా లేదా ప్రసారం చేసినా.. వారికి జైలు శిక్ష విధించబడుతుంది. ఈ శిక్ష మూడు సంవత్సరాల వరకు పొడిగించవచ్చు, లేదా జరిమానా లేదా రెండింటినీ అమలు చేయవచ్చుఆర్ పి చట్టం 1951 సెక్షన్ 125 : ఎన్నికలకు సంబంధించి వివిధ వర్గాల మధ్య శత్రుత్వాన్ని ప్రోత్సహించడం జరిగితే ఈ చట్టం క్రింద శిక్షకు అర్హులుఐపీసీ సెక్షన్లు 153 ఏ :మతం, జాతి, జన్మస్థలం, నివాసం, భాష మొదలైన వాటి ఆధారంగా వివిధ సమూహాల మధ్య శత్రుత్వాన్ని పెంపొందించడం మరియు సామరస్య పరిరక్షణకు హాని కలిగించే చర్యలు చేయడంఐపిసి సెక్షన్లు 153 బి : జాతీయ-సమగ్రతకు విఘాతం కలిగించే ఆరోపణలు, వాదనలు.ఐపీసీ సెక్షన్ 295 ఏ : ఉద్దేశపూర్వక, హానికరమైన చర్యలు. ఒక తరగతి లేదా మతం వారు.. వేరొక మతం లేదా మత విశ్వాసాలను అవమానించడం ద్వారా వారి మతపరమైన భావాలను ఆగ్రహానికి గురిచేయడానికి ఉద్దేశించబడిందిఐపీసీ సెక్షన్ 298 : ఈ చట్టం ప్రకారం.. మతపరమైన భావాలను గాయపరిచే ఉద్దేశ్యంతో పదాలు మొదలైనవి చెప్పడంఆర్ పి చట్టం 1951 సెక్షన్ 123(3 ఏ) :మతం, జాతి, కులం, కమ్యూనిటీ లేదా భాష ప్రాతిపదికన, అభ్యర్థి లేదా అతని ఏజెంట్ లేదా మరే ఇతర వ్యక్తి ద్వారా భారతదేశంలోని వివిధ తరగతుల పౌరుల మధ్య శత్రుత్వం లేదా ద్వేష భావాలను ప్రోత్సహించడం లేదా ప్రోత్సహించడానికి ప్రయత్నించడం ఒక అభ్యర్థి లేదా అతని ఎన్నికల ఏజెంట్ యొక్క సమ్మతి ఆ అభ్యర్థి యొక్క ఎన్నికల అవకాశాలను మెరుగుపరచడానికి లేదా ఏదైనా అభ్యర్థి ఎన్నికను పక్షపాతంగా ప్రభావితం చేయడానికి సంబంధించినది.ఆర్ పి చట్టంలోని సెక్షన్ 94 : ఓటింగ్ గోప్యత ఉల్లంఘనఐపిసి సెక్షన్ 171 సి : ఎన్నికలలో మితిమీరిన ప్రభావం (1) ఎవరైనా స్వచ్ఛందంగా జోక్యం చేసుకున్నా లేదా ఏదైనా ఎన్నికల హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవడంలో జోక్యం చేసుకునేందుకు ప్రయత్నించినా, ఎన్నికల్లో అనవసర ప్రభావానికి లోనవుతారుఐపిసి సెక్షన్ 171 జి:ఎన్నికలకు సంబంధించి తప్పుడు ప్రకటన అనేది.. ఎన్నికల ఫలితాన్ని ప్రభావితం చేయాలనే ఉద్దేశ్యంతో.. అది అబద్ధమని తనకు తెలిసినా లేదా అబద్ధమని నమ్ముతున్న విషయాన్ని వాస్తవ రూపంగా ఎవరు ప్రచురించినా.. అది వ్యక్తిగత పాత్రకు సంబందించిందే అని, చట్టవ్యతిరేకమైన చర్యగా శిక్షకు అర్హులుఆర్ పి చట్టం 1951 సెక్షన్ 126-1- బి : సైలెన్స్ పీరియడ్ లో ఒపీనియన్ పోల్స్ నిషేధం.ఆర్ పి చట్టం 1951 సెక్షన్ 126 ఏ ఎగ్జిట్ పోల్ యొక్క పరిమితి - ఆర్ పి. చట్టం, 1951లోని సెక్షన్ 126 ఏ ప్రకారం.. నిర్ణీత వ్యవధిలో ఎగ్జిట్ పోల్ నిర్వహించడం మరియు వాటి ఫలితాలను ప్రచారం చేయడాన్ని నిషేధిస్తుంది

ఐపీసీ సెక్షన్ 471 నకిలీ డాక్యుమెంట్ లేదా ఎలక్ట్రానిక్ రికార్డును నమ్మదగినదిగా లేదా నిజమైనదిగా ఉపయోగిస్తే, అతను ఆ మేరకు శిక్షించబడతాడని కలెక్టర్ వివరించారు.

# ఎన్నికల ప్రక్రియలో పోలింగ్.. అత్యంత కీలకమైనది

## -జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు
## -ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు పిపిటి, డెమో బ్యాలెట్ బాక్సులు, పేపర్ల ప్రదర్శన ద్వారా శిక్షణ





కడప, ఏప్రిల్ 13 (తరణం బబ్యూరో) ఎన్నికల ప్రక్రియ లో పోలింగ్ ఘట్టం అత్యంత కీలకమైనదని, ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు ప్రతి అంశాన్ని సూక్ష్మ పరిశీలన, అవగాహనతో చేపట్టాలని.. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తెలిపారు. శనివారం నగరంలోని గాంధీ నగర్ ఉన్నత పాఠశాలలో సార్వత్రిక ఎన్నికల విధులకు నియమించిన ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు.. కడప రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ మధుసూదన్ అధ్యక్షతన శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పివోలు, ఏపీవోలకు పలు సూచనలిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ..వచ్చే నెలలో జరిగే సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలను సజావుగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరిపేందుకు ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు.. డెమో బ్యాలెట్ బాక్సులు, ఈవిఎం, వివిప్యాడ్ చూపిస్తూ.. వాటి నిర్వహణ ఎలా చేపట్టాలనే అంశాలను పవర్ పాయింట్ ప్రదర్శన ద్వారా వివరించడం.. పోలింగ్ ప్రక్రియలో విధులు నిర్వర్తించే వారికి ఎంతో ఉపయుక్తం అన్నారు. పోలింగ్ స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా జరిగేలా చూడాలని, ఎన్నికల సిబ్బంది ప్రతి ఒక్కరూ వారికి కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.అనంతరం శిక్షణా కార్యక్రమం తీరును పర్యవేక్షించిన జిల్లా ఎన్నికల కమాండ్ కంట్రోల్ రూమ్ పర్యవేక్షణాధికారి, కడప నగర కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్.. శిక్షణకు హాజరైన పివోలు, ఏపివోల అటెండెన్స్ షీట్లను పరిశీలించారు.

# టీడీపీ లో అభ్యర్థి ఖరరైనా ఆగని అసంతృప్తి

## అధినేత బలపరచిన అభ్యర్థి ఒకరు
## అధినేత నిర్ణయం సమీక్షించాలని మరొకరు
## పోటా పోటీ గా ఎన్నికల ప్రచారం
## క్యాడర్ లో అయోమయం



రాజంపేట.ఏప్రిల్. 13 (తరణం ప్రతినిధి)రాజంపేట టీడీపీ లో అసంతృప్తి ఆగలేదు...అసమ్మతి తగ్గలేదు... అభ్యర్థి ఒకవైపు... ఆశవహులు మరో వైపు ఎవరికి వారు వేరుగా ప్రచారం ప్రారంభించారు. ఒకరు అధినేత అధికారికంగా ప్రకటించిన అభ్యర్థి ఐతే, మరొకరు టికెట్ ఆశించి భంగపడ్డవారు. ఒకరు సాయిబాబా ఆలయం లో పూజలు చేసి ఇంటింటి ప్రచారం చేస్తే... మరొకరు ఆంజనేయ స్వామి ఆలయం లో పూజలు చేసి ప్రచారాన్ని ప్రారంభించారు. అందరు ఒకే పార్టీ వారే.. అందరి చేతిలో పసుపు జండాలే కావడం తో పార్టీ క్యాడర్ లో అయోమయం నెలకొంది.రాజంపేట టీడీపీ లో అయోమయం నెలకొంది. ఇటీవల రాజంపేట టీడీపీ శాసనసభ అభ్యర్థి గా సుగావాసి సుబ్రహ్మణ్యం ను టీడీపీ అధినేత ప్రకటించారు. 2019 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి గా పోటీ చేసి ఓడిపోయిన బత్యాల చంగాలరాయుడు అప్పటి నుంచి పార్టీ ని అంటిపెట్టుకుని, పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తు వచ్చారు. 2024 లో టికెట్ తనకే వస్తుందని ఆశించారు. అనూహ్యంగా పార్టీ అధినేత రాయచోటి కి చెందిన సుగావాసి బాల సుబ్రహ్మణ్యం కు కేటాయించింది. దీన్ని పార్టీ లో ఉన్న బత్యాల వర్గం వ్యతిరేకించింది. బాబు నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని కోరుతూ వచ్చారు. స్థానిక నేతనైనా నాకు టికెట్ కేటాయించాలని కోరుతూ వస్తున్నారు.ఇటీవల బత్యాల తన బల నిరూపణకు రాజంపేట, రైల్వే కోడూరు నియోజకవర్గలలో ర్యాలీ లు చేశాడు. ఐతే అధినేత నుంచి ఎలాంటి సాంకేతలు రాలేదు.టీడీపీ అభ్యర్థి గా ప్రకటించిన సుబ్రహ్మణ్యం మాత్రం నియోజకవర్గం లో అందరిని కలుసుకుని ప్రచారానికి సిద్దమయ్యారు. సుబ్రహ్మణ్యం పట్టణం లోని ఆంజనేయ స్వామి ఆలయం లో పూజలు చేసి ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ఐతే టికెట్ ఆశించి భంగపడ్డ బత్యాల చంగాలరాయుడు కూడా పట్టణం లోని సాయిబాబా ఆలయం లో పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించారు. టీడీపీ బలపరిచిన అభ్యర్థి ని తానేనని అధినేత ఎంపిక చేసిన తనకు ఓటు వేయాలని సుబ్రహ్మణ్యం కోరగా. అధినేత నిర్ణయం పునఃసమీక్షిస్తారని నియోజకవర్గం లో బలమైన నేతను నేనే అని తనకు ఓటు వేయాలని బీసీఆర్ కోరారు. ఇద్దరు ఒకే పార్టీ కి చెందిన వారు.ఇద్దరివీ ఒకే జెండాలు దీంతో క్యాడర్ లో అయోమయం నెలకొంది. ఈ అసంతృప్తి సమసిపోకపోతే పార్టీ కి తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉంది.రాజకీయ మేధావులతో మాజీ సీఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మంతనాలుఏ నోట విన్నా బత్యాల భవన్లో నల్లారి జరిపిన చర్చల మాటేరాజంపేట నియోజకవర్గం లోని రాజకీయ మేధావులు, ప్రముఖులు, న్యాయవాదులు, టిడిపి, జనసేన, బిజెపి పార్టీలలోని సీనియర్ నాయకులతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గురువారం అర్ధరాత్రి వరకు బత్యాల భవన్లో ఇటు బత్యాల చెంగల్ రాయుడు, అటు రైల్వే కోడూరు ఇంచార్జి ముక్కా రూపానంద రెడ్డి, ప్రముఖ సీనియర్ న్యాయవాది సింగంశెట్టి రవీంద్ర లతో కలిసి నియోజవర్గంలోని అన్ని మండలాలకు సంబంధించిన రాజకీయ సీనియర్ నాయకులతో సుదీర్ఘ మంతనాలు జరిపారు. దీంతో అసలు బత్యాల భవన్లో నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఏం చర్చలు జరిపారు. మళ్లీ రాజంపేట టిడిపి అభ్యర్థిని రైల్వే కోడూరు లో మాదిరిగా మారుస్తారా? లేక సుగవాసినే కొనసాగిస్తారా.? ప్రతిసారి ఎన్నికల్లో ఈ అభ్యర్థి మార్పుల గొడవ మనకు ఏంటి ? నిన్నటి వరకు బత్యాల చెంగల్ రాయుడు వద్ద ఉన్నాము కదా అధిష్టానం అకస్మాత్తుగా ఉన్నట్లుండి రాయచోటి వాసి అయినటువంటి సుగవాసి బాలసుబ్రమణ్యమును అభ్యర్థిగా ప్రకటిస్తేనే కదా మనం అటువైపు వెళ్ళింది. లేకపోతే వెళ్లే వాళ్ళము కాదు కదా , ఇప్పుడు మాజీ సీఎం, రాజంపేట పార్లమెంట్ బిజెపి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి చర్చలు అనంతరం ఒకవేళ మళ్లీ బత్యాల చెంగల్ రాయుడికి చంద్రబాబు టికెట్టు కేటాయిస్తే మనం ఏ మొఖం పెట్టుకొని మళ్లీ బత్యాల వద్దకు వెళ్లాలి అంటూ మదన పడుతూ ద్వితీయశ్రేణి నాయకులు ఆలోచనలో పడ్డారు. రాజంపేట బిజెపి కార్యాలయం లో సాయి లోకేష్ , టిడిపి అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం, బిజెపి నాయకులు నాగోతు రమేష్ నాయుడు, పోతుకుంట రమేష్ నాయుడు లతో మంతనాలు జరిపారు. అదేవిధంగా జనసేన నాయకులు యల్లటూరు శ్రీనివాసరాజు తో కలిసి కాసేపు మంతనాలు జరిపారు.అయితే రాజంపేట నియోజకవర్గంలోని రాజకీయ మేధావులు టిడిపి జనసేన బిజెపి సీనియర్ నాయకులు ప్రధానంగా రాజంపేట టిడిపి అభ్యర్థుల ఖరారు విషయంపైనే ఎక్కువ శాతం మంది మాజీ సీఎంకు ఫీడ్ బ్యాక్ ఇచ్చినట్లు తెలిసింది. చంద్రబాబు నాయుడు రాజంపేట నియోజకవర్గంలోని రాజకీయ మేధావులతో గాని ఇటు ఎన్డీఏ కూటమి నాయకులతో కానీ చర్చించకుండా, ఐదేళ్లపాటు పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్నటువంటి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జి బత్యాల చెంగల్ రాయుడు కు కూడా ఒక మాటైనా చెప్పకుండా ఇక్కడ అభ్యర్థులు లేనట్లుగా ఆయన భావించి పలువురు బ్రోకర్ల మాటలు విని రాయచోటి నుంచి ఇక్కడికి సుగవాసిని అభ్యర్థిగా తీసుకొచ్చి టికెట్ ఇవ్వడం చాలా దారుణమని పార్టీ ప్రారంభం నుంచి ఎన్టీఆర్ చంద్రబాబుతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తూ ఉన్నటువంటి సీనియర్ నాయకులు కూడా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి సూచించినట్లు పలువురు రాజకీయ మేధావులు మీడియాకు తెలిపారు. ఇప్పటికైనా మించిపోయింది ఏమీ లేదని రాజంపేట తెదేపా అభ్యర్థి విషయంలో బాబు మరొకసారి పునర్ ఆలోచించి బత్యాలకు టికెట్టు కేటాయిస్తే 50 వేల ఓట్ల మెజార్టీ తో విజయ ధంకా మోగిస్తామని కిరణ్ కుమార్ రెడ్డికి చెప్పామని తెలిపారు. అలాకాకుండా చంద్రబాబు నాయుడు సుగవాసి బాలసుబ్రమణ్యం నే అభ్యర్థిగా ఉంచి ఈ ఎన్నికల్లో పోటీ చేస్తే రాజంపేట రైల్వే కోడూరు నియోజకవర్గాల్లో అభ్యర్థులతో పాటు పార్లమెంటు అభ్యర్థి కూడా ఓటమిని చవిచూస్తారని మాజీ సీఎం, ప్రస్తుత రాజంపేట పార్లమెంట్ బిజెపి అభ్యర్థి నల్లారికి ముక్తకంఠంతో రాజంపేట నియోజకవర్గంలోని మేధావులు చెప్పినట్లు నల్లారి తో జరిగిన మంతనాల్లో పాల్గొన్న పలువురు మీడియాకు తెలిపారు. స్పందించిన నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాజంపేట తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఖరారు విషయం మా పార్టీ పరిధి, నా పరిధిలో లేదని అది వేరే పార్టీ కాబట్టి ఆ పార్టీకి అధ్యక్షుడు కూడా ఉంటారని ఇక్కడ జరిగిన విషయాలన్నింటినీ పూలం కుశంగా టిడిపి అధినేత చంద్రబాబుకు వివరిస్తానని. తుది నిర్ణయం బాబు దేనని అంతకుమించి తానేమి చేయలేనని తమకు తెలిపినట్లు పలువురు రాజకీయ మేధావులు తెలిపారు. ఏం జరుగుతుందో రాజంపేట నియోజకవర్గం ప్రజలు ఓటర్లు మళ్ళీ ఉత్కంఠ భరితంగా వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# టిడిపి విజయానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి

## టిడిపి జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు
## అందరిని కలుపుకొని ముందుకెళ్తా.. విజయం సాధిస్తా : సుగవాసి బాలసుబ్రమణ్యం




అన్నమయ్య ఏప్రిల్ 13( తరణం బ్యూరో)రాజంపేట టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం విజయం కోసం ప్రతి కార్యకర్త ఓ సైనికుడుల పనిచేసి గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉందని టిడిపి జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలిపారు. శనివారం వీరబల్లి మండల కేంద్రంలో టిడిపి మండల అధ్యక్షులు భానుగోపాల్ రాజు ఆధ్వర్యంలో జరిగిన టిడిపి, బిజెపి, జనసేన పార్టీల కార్యకర్తల ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా టిడిపి జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం లు హాజరయ్యారు. టిడిపి కార్యకర్తలు బాణాసంచా పేల్చి, జగన్మోహన్ రాజు, బాలసుబ్రహ్మణ్యం లను గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో వారు కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు రెడ్డప్ప రెడ్డి, సురేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తోళ్ల సురేంద్ర, మండల మహిళా అధ్యక్షురాలు నాగసుబ్బమ్మ, మట్లి సర్పంచ్ నాగార్జున ఆచారి, మాజీ సర్పంచులు నేతి రమణ, వెంకటరామరాజు, బొంగాని మల్లికార్జున, గ్రామ కమిటీల అధ్యక్షులు, మైనార్టీ, ఎస్సీ, బిసి సెల్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VIL - LAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.